కూలీలైనా ఇవ్వండి.. అన్నమైనా పెట్టండి...

- సచివాలయాల ఎదుట ఉపాధి కూలీల ధర్నాలు

దేవనకొండ : కరివేముల సచివాలయం ముందు ధర్నా చేస్తున్న ఉపాధి కూలీలు, వ్యకాసం నాయకులు

ప్రజాశక్తి - విలేకరులు

కూలీలైనా ఇవ్వడం.. అన్నమైనా పెట్టండి... అంటూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలు సచివాలయాల ఎదుట బుధవారం ధర్నా చేశారు. కొన్ని సచివాలయాల వద్ద భిక్షాటన చేశారు. ధర్నా అనంతరం సచివాలయ అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు.

దేవనకొండ మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, కల్లూరు మండలంలో ఉపాధ్యక్షులు కె.వెంకట్రాముడు, జిల్లా వ్యాప్తంగా పలువురు నాయకులు నాయకత్వం వహించారు.

దేవనకొండ : మండల వ్యాప్తంగా 6 నుంచి 8 వారాల ఉపాధి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, రెండు నెలలుగా ఉపాధి వేతనాలు రాకుంటే, ఇవ్వకుంటే ఎలా పని చేయాలని, వెంటనే ఉపాధి పెండింగ్ బిల్లులను కూలీల ఖాతాకు జమ చేయాలని వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీ సిఐటియు మండల కార్యదర్శి అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం వ్యకాస జిల్లా కమిటీ పిలుపుమేరకు మండలంలోని కరివేముల గ్రామంలో పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వ్యకాస ఆధ్వర్యంలో ఉపాధి కూలీలు ధర్నా చేపట్టారు. వ్యకాస మండల నాయకులు రాముడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రెండు, రెండున్నర నెలలుగా ఉపాధి వేతనాలు రాకుంటే కూలీలు ఏం తిని బతకాలని ప్రశ్నించారు. వెంటనే పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పని చేసే ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. గతంలో ఇస్తున్న పాత పద్ధతిలోనే అలవెన్స్‌లు ఇవ్వాలని తెలిపారు. 200 రోజుల పనిదినాలు, రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లక్ష్మన్న, మోహన్, రంగమ్మ, ఈరన్న, రామకృష్ణ, దాస్, పోగన్న పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** మండలం గోనబావి, పాండవగల్లు గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలు నిరసన చేపట్టారు. వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న, మండల నాయకులు కె.గోవిందు, ఆయా గ్రామాల నాయకులు ప్రసాద్, వీరప్ప, ఆంజనేయ, దేవయ్య మాట్లాడారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం పని చేసిన 15 రోజుల్లోపు వేతనాలు చెల్లించాలని తెలిపారు. రెండు నెలలు గడుస్తున్నా ఒక్క వారం వేతనం కూడా అందలేదన్నారు. **కర్నూలు హాస్పిటల్ :** ఉపాధి హామీ చట్టం కూలీల 8 వారాల పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రామాంజనేయులు, సిఐటియు మండల కార్యదర్శి కె.మధు డిమాండ్ చేశారు. ఉలిందకొండ గ్రామ సచివాలయం ఎదుట ధర్నా చేసి అధికారులకు వినతి పత్రం అందజేశారు.

ఆదోనిలో నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధి కూలీలు, వ్యకాస నాయకులు

కర్నూలు క్రైం : కర్నూలు మండలంలో గార్గేయపురం, రేమట, గొందిపర్ల, ఇ.తాండ్రపాడు, గ్రామ సచివాలయాల ముందు. ఈ సందర్భంగా వెంకట్రాముడు మాట్లాడుతూ 8వారాల ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు ఉపాధి కార్మికులకు రావాల్సి ఉందన్నారు. బిల్లులు ఇవ్వకపోతే కూలోల్లు ఏమి తిని బ్రతకాలి, ఏమి తిని పనులు చేయాలని ప్రశ్నించారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర, సిఐటియు మండలాధ్యక్షుడు ఉషనయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోపాల్ , ఈ తాండ్రపాడు సర్పంచి బాలపీర పాల్గొన్నారు.

కర్నూలు క్రైం : సచివాలయ అధికారికి వినతిపత్రం ఇస్తున్న వెంకట్రాముడు , ఉపాధి కూలీలు

ఉన్నతాశయంతో జగనన్న అమ్మఒడి

- కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే ఉన్నతాశయంతో జగన్నఅమ్మ ఒడి అమలు చేస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. జగనన్న అమ్మ ఒడి పథకం కింద 2,42,241 విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లో రూ.363.3615 కోట్ల ఆర్థిక సహాయాన్ని నేరుగా ప్రభుత్వం జమ చేసిందని ఆమె తెలిపారు. బుధవారం కర్నూలు మండలం మిలిటరీ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. కలెక్టర్, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, డాక్టర్ జె.సుధాకర్, డిఇఒ రంగారెడ్డి, సమగ్ర శిక్ష అభియాన్ అడిషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.వేణుగోపాల్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నాలుగేళ్లుగా ప్రత్యక్షంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను అనుభవిస్తున్నారన్నారు. విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వస్తుందని, దానింతా మీరు సాక్షి భూతులుగా ఉన్నారన్నారు. విద్యార్థులకు అందించే చదువులో నాణ్యతను పెంపొందిస్తూ వారికి అందించే మౌలిక సదుపాయాలు నాడు-నేడు రూపంలో వారి ఆత్మ గౌరవాన్ని పెంచుతున్నారన్నారు. జగనన్న విద్యా కానుక కిట్ల ద్వారా ప్రైవేటు విద్యార్థులకు దీటుగా అందించి వారి ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుందన్నారు. జగనన్న గోరుముద్ద ద్వారా మంచి రుచికరమైన, నాణ్యమైన, బలవర్ధకమైన ఆహారాన్ని పిల్లలకు అందజేస్తూ వారిని భౌతికంగా, మానసికంగా ఎదుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలలో ఇంగ్లీష్ మాధ్యమాన్ని ప్రవేశపెట్టి ఎన్ని రకాలుగా వీలైతే అన్ని సంస్కరణలు చేస్తూ పూర్తి సమగ్ర అభివృద్ధి దిశగా విద్యా రంగంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందన్నారు. ఈ రోజు జగనన్న అమ్మ ఒడి ద్వారా తల్లులకు అందజేస్తున్న నాలుగవ విడత నగదు మొత్తాన్ని తల్లులందరూ జాగ్రత్త చేసుకొని పిల్లల భవిష్యత్తు కోసం ఖర్చు చేయాలని సూచించారు. అనంతరం రూ.363.3615 కోట్ల మెగా చెక్కును తల్లులకు అందించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపిపి వెంకటేశ్వరమ్మ, ఎంపిటిసి జ్యోతి, సర్పంచి మాధురి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ డి.రామకృష్ణయ్య, గార్గేయపురం సింగిల్ విండో చైర్మన్ వినయ్ కుమార్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మెహబూబ్‌బాషా, డిప్యూటీ డిఇఒ హనుమంతరావు పాల్గొన్నారు.

చెక్కును అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యేలు

జిజిహెచ్‌లో ట్రాన్స్ జెండర్స్‌కు అవగాహన

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సదరం క్యాంప్ పై ట్రాన్స్ జెండర్స్‌కు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించామని ఆసుపత్రి ఇన్ చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ సదరం క్యాంపులో ట్రాన్స్ జెండర్స్‌కు మెడికల్ ఎగ్జామినేషన్ చేసి 18 మంది అర్హులైన వారికి వెంటనే సర్టిఫికెట్లు అందజేశామని తెలిపారు. సదరన్ క్యాంపులో ట్రాన్స్ జెండర్స్‌లో ఒకరు ఎలిజిబుల్ కాలేదని అన్నారు. ఆసుపత్రిలో ట్రాన్స్ జెండర్ కొరకు ప్రత్యేకంగా ఒపి నంబర్ 44 అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ శ్రీనివాస రావు మాట్లాడుతూ కర్నూలులోని ట్రాన్స్ జెండర్స్ వన్ స్టాప్ సెంటర్‌లో విలేజ్ లీగల్ కేర్ అండ్ సపోర్ట్ సెంటర్‌ను ప్రారంభించి, న్యాయ సేవలు అందించాలని ఆదేశించారు. కర్నూలులోని వన్‌స్టాప్ సెంటర్‌లో ఫిర్యాదులకు ఒక ప్యానెల్ లాయర్ హాజరుకావాలని అన్నారు. చైర్మన్ కమ్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కర్నూలు (విలేజ్ లీగల్ కేర్) లోని ట్రాన్స్ జెండర్స్ వన్ స్టాప్ సెంటర్‌లో ఫిర్యాదులకు హాజరయ్యేందుకు పి.శివసుదర్శన్‌ను ప్యానెల్ లాయర్‌గా నియమించినట్లు తెలిపారు. ఈ సపోర్ట్ సెంటర్‌లో నెలలో రెండుసార్లు ట్రాన్స్ జెండర్స్‌కు ఏవైనా అసౌకర్యాలు, నష్టపరిహారం, సేవలో లోపాలు ఉంటే చర్చించి వాటిని పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఆర్ఎంఒ డాక్టర్ వెంకటరమణ, జిల్లా ఎయిడ్స్, లెప్రసీ అండ్ టిబి ఆఫీసర్ డాక్టర్ బాస్కర్, ప్యానెల్ లాయర్ పి శివ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్స్‌కు అవగాహన కల్పిస్తున్న ఆసుపత్రి ఇన్‌ఛార్జీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర రెడ్డి

సెప్టెంబర్ 30 నాటికి భూహక్కు పత్రాల పంపిణీ : జెసి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

భూహక్కు పత్రాలను సెప్టెంబర్ 30 నాటికి పంపిణీ పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య రీసర్వే సిబ్బందిని ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని రీసర్వే డాటా ప్రాసెసింగ్ సెంటర్‌ను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. రీ సర్వే డాటా ప్రాసెసింగ్ వేగవంతం చేయాలని ప్రాసెసింగ్ చేయడంలో సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తేవాలని రీసర్వే సిబ్బందిని ఆదేశించారు. ఆగస్టు 31 నాటికి ఆర్ఒఆర్ , పబ్లికేషన్ పూర్తి కావాలన్నారు. సెప్టెంబర్ 30 నాటికి స్టోన్ ప్లాంటేషన్ , భూ హక్కు పత్రాల పంపిణీ పూర్తిచేయాలని ల్యాండ్ సర్వే ఎడిని రీ సర్వే సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు, విలేజ్ సర్వేయర్లు, తహశీల్దారులు, డిప్యూటీ తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

చర్చిలపై దాడులను ఆపాలి

- కలెక్టరేట్ ఎదుట క్రైస్తవుల ధర్నా

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

మణిపూర్ రాష్ట్రంలో చర్చిలపై దాడులను ఆపాలని క్రైస్తవ సంఘాలు డిమాండ్ చేశాయి. మణిపూర్‌లో చర్చిలపై జరిగిన దాడులను నిరసిస్తూ బుధవారం రాత్రి కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో క్రైస్తవ సంఘాలు ధర్నా చేశాయి. కర్నూల్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, ఈ ధర్నాకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెజె. విజయ్ కుమార్, బేతపూడి సునీల్, ఎస్.జయ కాంత్, బి.జాషువా,. డానియల్ జెట్టి ప్రభుదాసు, సోలోమోను,వైసిపి నాయకులు బి జాన్ విల్సన్ పాల్ , బెనిడిట్ తదితర క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అన్ని వర్గాలకు ఆరాధ్యులు

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్‌సి కమిషన్ సభ్యులు కె.భసవరాజు

- ఎస్సీ కమిషన్ సభ్యులు కట్టెపోగు బసవరాజు

ప్రజాశక్తి - మంత్రాలయం

భారత రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యులని ఎస్సీ కమిషన్ సభ్యులు కట్టెపోగు బసవరాజు తెలిపారు. బుధవారం మండలంలోని వగరూరు, తిమ్మాపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహ దాత డాక్టర్ మల్లెల ఆలెఫ్రెడ్ రాజు, కదిరికోట సునీల్ కుమార్, జై భీమ్ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగులు టిఎం.రమేష్, వి.తిమ్మాపురం సర్పంచి వీరారెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఒ మణిమంజరి, సిఐ శ్రీనివాసులు, ఎస్ఐ వేణుగోపాల్ రాజు, జిల్లా అధ్యక్షులు ముత్తు, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమన్న పాల్గొన్నారు.

జొన్నగిరి పంచాయతీ కార్యదర్శికి ఇస్తున్న సిపిఎం నాయకులు , స్థానికులు

తాగునీటి కోసం సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలి మండలం దేశాయి తాండాలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బుధవారం జొన్నగిరి సచివాలయం దగ్గర సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామస్తులు ధర్నా చేశారు. శ్రీరాములు మాట్లాడుతూ దేశాయి తండాలో మంచి నీటి తీవ్ర రూపం దాల్చిన సంబంధిత అధికారులు పట్టించు కోవడం లేదన్నారు. దీంతో గ్రామస్తులు నీటి కోసం దూర ప్రాంతం నుండి బిందెలుతో తెచ్చుకోవాలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగార్జున, గ్రామస్తులు రాజు, ఓబులేసు, నారాయణ, ఆంజినేయ, కాలనీ వాసులు పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి గోపాల్ కు వినతి పత్రం అందచేశారు.

పివి నరసింహారావుకు ఘననివాళి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మాజీ ప్రధాని పివి.నరసింహారావు 103వ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. డిసిసి అధ్యక్షుడు సుధాకర్ బాబు పివి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కె. సత్యనారాయణ గుప్త, బి. బతుకన్న, దామోదరం రాధాకృష్ణ, కె.బాబురావు, ఎన్‌సి బజారన్న, ఖాజా హుస్సేన్, ఎస్.ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు బక్రీదు శుభాకాంక్షలు

ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు డిసిసి అధ్యక్షుడు సుధాకర్ బాబు ఓ ప్రకటనలో తెలియజేశారు

అక్రమ లే ఔట్ లో అమ్మకాలు జరిపితే చర్యలు

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలోని కంభదహాల్ గ్రామంలో అక్రమార్కులు అనుమతులు లేకుండా అక్రమ లేఅవుట్ వేశారని అందులో అమ్మకాలు చేపడితే చర్యలు తప్పవని ఇఒఆర్‌డి సందీప్ హెచ్చరించారు. బుధవారం కార్యదర్శి అభిషేక్ సమక్షంలో అక్కడ తనిఖీ చేసి అక్రమంగా వేసిన రాళ్ళు, రోడ్లను తొలగించేశారు. ఈ సందర్భంగా అక్రమ లే అవుట్‌లలో స్థలాలు, ప్లాట్లు కొన్నచో చెల్లవని, ప్రభుత్వం నుండి ఎలాంటి సౌకర్యాలు కల్పించబోమని పేర్కొన్నారు.

అక్రమ లే ఔట్‌ను పరిశీలిస్తున్న అధికారులు

ప్రభుత్వ భూమిలో పేదలకు పట్టాలివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఓర్వకల్లు మండలంలో ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు భూ పంపిణీ చేసి పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పేదలు సాగు చేసుకున్న భూములను సిపిఎం బృందం జి.రామకృష్ణ మండల కార్యదర్శి బి.నాగన్న మండల నాయకులు జి.శ్రీధర్ ఎస్ మధుసూదన్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పేదలు10-15 సంవత్సరాలుగా ముళ్ళ పొదలు తొలగించి కొండలు గుట్టలను లక్షలాది రూపాయలు ఖర్చు చేసి భూములను సాగు చేశారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా సాగులో ఉన్న ప్రతి పేదవాడికి భూ పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతుకు ఎకరం, రెండెకరాల భూమి ఉన్నట్లయితే సాగు చేసి తమ పిల్లలను చదివించుకుని సంతోషంగా జీవించగలడని, భూమి అనేది కుటుంబానికి భరోసానిస్తుందని అన్నారు. గతంలో అనేక పోరాటాల ఫలితంగా వైఎస్.రాజశేఖర్ రెడ్డి భూ పంపిణీ చేపట్టారని 10 సంవత్సరాలుగా భూ పంపిణీ కార్యక్రమాన్ని ఆటకెక్కించారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సాగులో ఉన్న ప్రతి పేదవాడికి భూ పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాసుంబాష, ఆంజనేయులు, బషీర్ దస్తగిరి సంజీవ, రోషన్న తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాల అవార్డ్స్ పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు టౌన్ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన 'జగనన్న ఆణిముత్యాలు (స్టేట్ బ్రిలియన్స్ అవార్డ్స్)' కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ విద్యార్థులకు అవార్డులను, సర్టిఫికెట్లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం విద్యకు, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకుని పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను 'జగనన్న ఆణిముత్యాలు (స్టేట్ బ్రిలియన్స్ అవార్డ్స్) అందిస్తున్నామని అన్నారు. వివిధ ప్రభుత్వ మేనేజ్మెంట్లలో నడుస్తున్న పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో 2023 మార్చి, ఏప్రిల్ పబ్లిక్ పరీక్షల్లో మొదటి మూడు స్థానాలు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులను జగనన్న ఆణిముత్యాలు అవార్డులతో ప్రభుత్వం సన్మానించనుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఒ రంగారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

నగదు, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ , డిఇఒ

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - సి బెళగల్

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎడి హరికృష్ణకు చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.రాజు అధ్యక్షుడు కె. లక్ష్మన్న ఉపాధ్యక్షుడు బి.కాలప్ప చేనేత జిల్లా కమిటీ, చేనేత కార్మికుల ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం ఇచ్చారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు 11 రకాల రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలన్నారు. పట్టు జరీ రంగులు , ఇతర ముడి సరుకుల మీద జిఎస్‌టి తొలగించాలని, మాస్టర్ వీవర్స్ వద్ద గుట్టలుగా స్టాకు నిలబడడం వలన చేనేత కార్మికులకు పని దొరకడం లేదని, మాస్టర్ వీవర్స్ వద్ద నిలువ ఉన్న సరుకును ప్రభుత్వమే కొని వారికి ఉపశమనం కల్పించాలని కోరారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అర్హులైన చేనేత కార్మికులందరికీ పెన్షన్లు ఇవ్వాలని, పూచికత్తులేని బ్యాంకు రుణాలు ఇవ్వాలని, ప్రభుత్వం మూడు సెంట్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించాలని, మగ్గాలు ఏర్పాటు చేసుకొనుటకు షెడ్లను నిర్మించాలని, మాస్టర్ వివర్ వద్ద నేత పని చేస్తున్న కార్మికుల అందరికీ రూ.24 వేలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. కరెంటు 200 యూనిట్లు ప్రతి చేనేత కార్మిక కుటుంబానికి ఉచితంగా ఇవ్వాలనిని కోరారు.

అంధ విద్యార్థికి రూ.40వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సిల్వర్ జూబ్లీలోని డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న అంద విద్యార్థి కోటికి రూ.40 వేల ఆర్థిక సహాయాన్ని క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సాయి గోపాల్ బుధవారం అందజేశారు. కళాశాల పూర్వ విద్యార్థులు రూ.30000 వర్సిటీ రిజిస్ట్రార్ రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి.సుబ్రహ్మణ్య కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర విద్యార్థినికి కాటసాని అభినందన

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

2023వ సంవత్సరానికి గాను ఉత్తమ ప్రభావవంతమైన విద్యార్థిగా ఎన్నికై, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా రూ.50,000 చెక్కును రవీంద్ర కళాశాల డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న నారాయణ అక్షర, తండ్రి సత్యం తీసుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి స్వగహంలో కలిసారు. ఎమ్మెల్యే కాటసాని విద్యార్థి అక్షరను అభినందించారు.

అక్షరను అభినందిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

బక్రీద్ ను ప్రశాంతంగా జరపుకోవాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలో నేడు బక్రీద్ పర్వదినం సందర్భంగా ప్రార్థనలను ప్రశాంతంగా జరపు కోవాలని ఎస్ఐ పీరయ్య ముస్లిం సోదరులకు సూచించారు. బుధవారం విలేకరులతో మాట్లా డారు. మసీదుల దగ్గర శాంతియూత ప్రార్థనలు చేసుకొని ఈద్గాల దగ్గరకు ప్రశాంతంగా వెళ్లాలని ఎవరైనా అల్లర్లకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు.

ఎస్ఐ పీరయ్య

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి

పత్తికొండ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ రెడ్డి

ప్రజాశక్తి-పత్తికొండ

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పత్తికొండ డిప్యూటీ కలెక్టర్ మనోజ్ రెడ్డి కోరారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ మండల గ్రామీణ ప్రాంతాలలో అర్హులైన వారందరూ సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. రేషన్ కార్డు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను, ప్రభుత్వం సేవలను అందజేస్తామని అన్నారు. ప్రజలుసమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరించే దిశగా పనిచేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

- మంత్రి గుమ్మనూరు జయరామ్

ప్రజాశక్తి - ఆస్పరి

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. బుధవారం మండలంలోని జోహరపురం గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' సర్పంచి నెల్లూరప్ప అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా స్థానిక వైసిపి నాయకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ కేంద్రాన్ని, రూ.23 లక్షలతో నిర్మించిన తాగునీటి సంపును మంత్రి చేతులమీదుగా ప్రారంభించారు. సచివాలయ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధికి సంబంధించి పత్రాలు అందజేశారు. అలాగే వారి కుటుంబంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.10 లక్షలు, బీసీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు రూ.10 లక్షలు మంజూరు చేశారు. వైసిపి నాయకులు గుమ్మనూరు నారాయణస్వామి, ఎంపిటిసి శ్రీరాములు, మండల కన్వీనర్ పెద్దయ్య, సింగిల్ విండో ఛైర్మన్ గోవర్ధన్, జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, జడ్‌పిటిసి దొరబాబు, మాజీ కన్వీనర్ రామాంజనేయులు, మండల సచివాలయ కన్వీనర్ బసవరాజు, సిఇఒ అశోక్, శివకోటి, నాగన్న, తహశీల్దార్ కుమారస్వామి, ఎంపిడిఒ రాణెమ్మ పాల్గొన్నారు.

ప్రజలకు లబ్ధిపత్రాన్ని అందజేస్తున్న మంత్రి గుమ్మనూరు జయరామ్

తూతూమంత్రంగా జగనన్న కాలనీలో రోడ్లు

- చూసీచూడనట్లు సంబంధిత అధికారులు

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరిలోని జగనన్న కాలనీలో రోడ్లను తూతూమంత్రంగా వేసి ప్రజాధనాన్ని స్వాహా చేసినట్లు మండల ప్రజలు విమర్శిస్తున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లు పనులు చేయించి చేతులు దులుపుకుంటున్నారని వాపోతున్నారు. జగనన్న కాలనీలో అన్ని వసతులూ ఉండాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషి సంబంధిత అధికారుల లోపం వల్ల నాణ్యత లేకపోయింది. జగనన్న కాలనీ గ్రావెల్ రోడ్లు రాళ్ల రోడ్లుగా ఇప్పటికీ దర్శనమిస్తూనే ఉన్నాయి. జగనన్న కాలనీలోకి బైక్ వెళ్లాలంటే గుండ్లు రాళ్లు, ముళ్లకంపలు ఉండడంతో చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. చిప్పగిరి జగనన్న కాలనీలో రోడ్ల అధ్వానస్థితిపై దృష్టి సారించాలని, నాసిరకంగా థర్డ్ పార్టీ నిర్మిస్తున్న గృహాలపై కలెక్టర్ దృష్టి సాధించాలని ప్రజలు కోరుతున్నారు.

జగనన్న కాలనీలో అధ్వానంగా వేసిన రోడ్డు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

'గడపగడపకు'తో సమస్యలు దూరం

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రాష్ట్రంలో 'గడపగడపకు మన ప్రభుత్వం'తో సమస్యలు దూరమై, ప్రజలు ప్రజాప్రతినిధులకు దగ్గరవుతున్నారని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'గడపగడపకు'లో తెలుసుకున్న సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు. అవసరం మేరకు ప్రతి వార్డుకూ రూ.20 లక్షలతో డ్రెయినేజీ, సిమెంట్ రోడ్లకు ప్రతిపాదనలు పంపి నిధులు మంజూరు చేయిస్తున్నామని చెప్పారు. ఎన్ని కుట్రలు పన్నినా ప్రజల ఆశీస్సుతో 2024లో కూడా అధికారం చేపడతామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపిడిఒ గీతా వాణి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ నాగమల్లయ్య, ఎపిఒ చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఎఇ మాలిక్, ఎపిఎం జనార్ధన, సర్పంచి రాము, వైస్ ఎంపిపి పుష్పలత, ఎంపిటిసిలు బసప్ప, వెటర్నరీ డాక్టర్ క్రాంతి కుమార్, ఇస్వి ఎస్ఐ విజయలక్ష్మి, వైసిపి సీనియర్ నాయకులు మెడికల్ నాగరాజు, హనుమంతప్ప, గర్జప్ప, వీరేష్, కుప్పలదొడ్డి మార్లింగప్ప, వాటర్‌షెడ్ ఛైర్మన్ సంతోష్, బలరాం, నాగరాజ్, గాదిలింగప్ప పాల్గొన్నారు.

సమయపాలన పాటించపోతే చర్యలు

- ఎంఇఒ-2 నాగేశప్ప

ప్రజాశక్తి - కోసిగి రూరల్

సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఎంఇఒ-2 నాగేశప్ప హెచ్చరించారు. బుధవారం మండలంలోని దుద్ది, చిర్తనకల్, మూగలదొడ్డి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, దుద్ది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగనన్న విద్యా కానుక, నాడు-నేడు పనులను, మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రార్థన సమయం కంటే 15 నిమిషాలు ముందు హాజరు కావాలని సూచించారు. అనంతరం చిర్తనకల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్, సర్పంచి ఆధ్వర్యంలో నాగేశప్పను సన్మానించారు. క్లస్టర్ సిఆర్‌పి యోహాన్ పాల్గొన్నారు.

రూ.16 లక్షల విలువైన పని ముట్లు పంపిణీ

ప్రజాశక్తి - పెద్దకడబూరు

జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ నార్మ్, కర్నూలు జిల్లా వ్యవసాయ శాఖ తరపున ఎస్సీ సబ్ ప్లాన్ 2022-23 పథకం కింద పెద్దకడబూరు గ్రామంలోని 323 మంది ఎస్సీ రైతులకు వ్యవసాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నార్మ్ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.రమేష్ నాయక్ మాట్లాడారు. 2022-23 సంవత్సరం ఎస్సీ సబ్‌ప్లాన్ కింద ఎస్సీ రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. గ్రామ రైతులు సహకరిస్తే ఇలాంటి కార్యక్రమాలు మున్ముందు మరిన్ని చేపడతామని చెప్పారు. వైసిపి రాష్ట్ర యువజన విభాగం నాయకులు వై.ప్రదీప్ రెడ్డి మాట్లాడారు. నార్మ్ సంస్థ వారు వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి ఎస్సీ రైతులకు వ్యవసాయ ఉపకరణాలు అందించడం ఆనందించదగ్గ విషయమన్నారు. ఎస్సీ రైతుల అభివృద్ధి కోసం ఇలాంటి ప్రణాళికలను చేయడానికి సిద్ధం వ్యవసాయ అధికారులను కోరారు. నార్మ్ చీఫ్ టెక్నికల్ అధికారులు డాక్టర్ విజయేంద్ర రెడ్డి, శేఖర్ రెడ్డి, నాందేవ్, జిల్లా వ్యవసాయ అధికారి పిఎల్.వరలక్ష్మి, ఆదోని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.గిరీష్, ఎఒ ఎం.వర ప్రసాద్, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పురుషోత్తం రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బి.రామ్మోహన్ రెడ్డి, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రవి చంద్రారెడ్డి, రఘురాముడు పాల్గొన్నారు.

పనిముట్లను పంపిణీ చేస్తున్న నాయకులు, శాస్త్రవేత్తలు

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 177/2020

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer .... Disputant
And
M. DEVENDRAPPA & Others ...Opponents

1. M.Devendrappa, S/o. M.Malleshappa. H.No: 1-150-9, Stantanpuram, kurnool Dt.
2. D.Sudheer, S/o. D.Sudarshanam, H.No:3-78-4, Balaji Nagar, Kurnool(Dt).
3. K.Govindu, S/o. K.Muni Swamy. H.No:4-50-A-180, Sree Ram Nagar, Kurnool(Dt).
4. B.Kotal Raghu S/o. B.K.Ramudu. H.No:18-210-6-7-24, IndrajithGuptha Nagar, Kodumur(M), Kurnool(Dt)

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **19-07-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
Place: Kurnool.
Date: -7-2023.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 213/2018

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer .... Disputant
And
K. SRINIVASULU & Others ...Opponents

1. Srinivasulu S/o. K.Erappa, H.No: 17-2884, Kranthi Nagar, Adoni(M), Kurnool(Dt).
2. N.RaMulamma, W/o. N.Laxmaiah, H.No:17/887/144, Kranthi Nagar, Adoni(M), Kurnool (Dt).
3. E.Laxmi Devi W/o. E.Bheema lingappa, H.No.6/6/9-54-A, Bhagya Nagar, Guntakal, Anantapuramu(Dt).
4. B.Samba Slvaiah, S/o. B.Krishna Murthy, H.No.20/60, Narayana Gunta, Adoni, Kurnool (Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **19-07-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
Place: Kurnool.
Date: -7-2023.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 21/2020

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer .... Disputant
AND
M.G. GOVINDA RAJULU & Others ...Opponents

1. M.G.Govinda Rajulu, S/o. M.G.Ayyappa. H.No:1-2355-12-1-5, Sai Nagar, Shilpa Estate, Yemmiganur (M), Kurnool(dt).
2. S.Vijaya Laxmi, D/o. S.Venkata Ramudu. H.no:2/60, Pagidyala, Kurnool(dt).
3. G.Venu Gopal, S/o. G.Chandra Sekhar. H.no:18/393, Court Road, Yemmiganur(M), Kurnool(Dt).
4. P.Dhasharatha Ramudu, S/o. P.Anjineyulu. H.No:1-2355-12-1-6, Sai Nagar, Shilpa Estate, Yemmiganur(M), Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **19-07-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
Place: Kurnool.
Date: -7-2023.
By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 35/2018

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer .... Disputant
And
M. NAGARAJU & Others ...Opponents

1. M.Nagaraju, S/o. M.Naga Seshanna, H.No:1-14, Tarigopula(V), Jupadubangla, nandikotkur, Kurnool(Dt).
2. S.Bhaskar, s/o. S.Narasimhulu, H.No:47/29-B, Budhawara peta, Kurnool(Dt).
3. N.Chinna Penchalaiah, S/o. Yanadaiah, H.No.39-84-63-E, Bapuji Nagar, Kurnool(Dt).
4. P.Krishna, s/o. Salanna, H.No:36/274, Chithala Street, Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **19-07-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
Place: Kurnool.
Date: -7-2023.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 431/2019

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer .... Disputant
And
G. MANJULA & Others ...Opponents

1. G.Manjula, W/o. G.Govinda raju. H.no:77-124-10-1-1, bagavan nagar, KallurEstate, Kallur(vi),kurnool(Dt).
2. B.Mohan, S/o.B.Narasimhulu. H.no:77-124-17-37, Bhagavan Nagar, N/R Santhi Nikethan School, Kallur(vi), Kurnool(Dt).
3. G.Udaya Kumar, S/o.G.Govinda Raju. H.no:77-124-10-1-1,bagavan nagar, Kallur Estate,Kallur(vi), kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 3

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **19-07-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
Place: Kurnool.
Date: -7-2023.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 46/2018

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer .... Disputant
And
B. LIYAKATH ALI & Others ...Opponents

1. B.Liyakath Ali, S/o. B.Mohammed Ali, H.No: MIG-138, APHB Colony, Adoni, Kurnool (Dt).
2. B.Vimala, D/o. B.Srinivasulu, H.No:16/304, Victoria Pet, Adoni, Kurnool.
3. K.Karimulla, S/o. K.Abdul Gafoor, H.No.18/230, Kowthalam Reddy Street, Adoni Kurnool.
4. S.Muhammed Arif, S/o. S.Basheer Ahmed, H.No:1/67/33, Khoni Mohalla, Adoni, Kurnool.
5. B.Mohammed Ali, S/o. B.Makath jani, H.No.MIG 138 APHB Colony, Adoni Kurnool.

NOTICE TO OPPONENTS No. 1 TO 5

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **19-07-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
Place: Kurnool.
Date: -7-2023.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 152/2020

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer .... Disputant
And
N. PRAFUL KUMAR & Others ...Opponents

1. N.Praful Kumar S/o. N.Vasantha Rao. Hindu aged about 63 years. Head Cashier In State Bank Of Mysore Adoni. H.No: 21/490,8th Road S.K.D,S,K,D Colony Adoni,Kurnool(Dt).
2. Y.Shantharam, S/o.Y.Rangappa Late , Hindu aged about 48 years. Singal Window Operator State Bank Of Mysore. H.No: H.I.G,1-90,APHB, Colony, Adoni,Kurnool(Dt).
3. S.Chama raja, S/o.S.Thimmappa. Hindu aged about 55 years. Singal Window Operator State Bank Of Mysore. H.No:4/343/44/1,Tellcom Colony,Adoni,Kurnool(Dt).
4. S.Naga Raj, S/o. S.Hanumanthappa, Hindu aged about 61 years. Special Asst ,State Bank Of Mysore Siruguppa, Raichur(Dt) H.No: Krishna Nagar 4th Cross Siruguppa Raichur(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **19-07-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
Place: Kurnool.
Date: -7-2023.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 171/2019

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer .... Disputant
And
YRV NAGESHWARA REDDY & Others ...Opponents

1. Y.R.V.Nageswara Reddy , S/O. Y.R.Venkata Reddy. H.No:-80-11-127, Abbas Nagar, Kallur(M), Kurnool(Dt).
2. B.Nagaraju, S/O. B.G.Subbanna. H.No:-64/1624, Nagappa Veedi, Kurnool(Dt).
3. P.Abdul Kareem, S/O. P.Dasthagiri. H.No:-87/426, Srilakshmi Nagar, Near Ravindra School, Kurnool(Dt).
4. G.Sudhakar, S/O. G.Daneyal. H.No:-11-97-A3, Abbas Nagar, Kallur(M), Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **19-07-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
Place: Kurnool.
Date: -7-2023.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 222/2022

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer .... Disputant
And
E. PRATHAP GOUD & Others ...Opponents

1. E.Prathap Goud S/o E.Anjaneyulu Hindu aged about 51 years. Rice Bussiness . H.No:15- 85,Pathpeta Dhone(M)Kurnool (Dt)
2. C.Husseani S/o C.Moulali Muslim aged about 41. years. Line Man Dhone A.P.S.P.D.C.L H.No:9-144-2-A,Kothapeta, Dhone (m)Kurnool (Dt)
3. B.Katam Raju S/o B.Anjaneyulu Hindu aged about 43 Years. Line Man Dhone A.P.S.P.D.C.L . H.No.9-36/-8, Dhone Kurnool (Dt).
4. E.Moola Mohan Babu S/o E.Moola Mohan Babu Hindu aged about 36 Years. I T : H.No.4- 127,Peddaraju Palem (v)Banghanpalle (M) Kurnool (Dt).
5. E.Lalithamma W/o E.Prathp Goud Hindu aged about 40 Years. H.No.15-85,Pathpeta Dhone(M)Kurnool (Dt)(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 5

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **19-07-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
Place: Kurnool.
Date: -7-2023.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps &

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 181/2020

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer .... Disputant
And
S. SULOCHANAMMA & Others ...Opponents

1. S.Sulochanamma, W/o. S.Nagendraiah. Hindu aged about 51 years. W/s:MPHA(F), Veldurthy PHC, Veldurthy(M), Kurnool. H.No:3-84, Yerukalacheruvu(V), Krishnagiri(M), Kurnool (Dt).
2. M.Yaseen, S/o. M.Mohammed Pasha, Hindu aged about 36 years. Irrigation Department, Office Sub Ordinate. H.No:004, Manopad, Undavelli(M), Jogulamba Gadwal(Dt).
3. M.Mohan, S/o. M.Kesanna. Hindu aged about 53 years. MPHS(M), PHC Thuggali(M). H.No.6-116, Boya Veedi, Veldurthy(M), Kurnoool (Dt).
4. P.Kasamma D/o. P.Siddaiah, Hindu aged about 45 years. MPHA Peapally. H.No: 9-22, Main Road, Nannuru(V), Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **19-07-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
Place: Kurnool.
Date: -7-2023.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 172/2018

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer .... Disputant
And
B. KHASIM & Others ...Opponents

1. B.Khasim, S/o. B.Narasanna. H.No.1/3301, SMT Colony, Yemmiganur, Kurnool (Dt).
2. G.Veena Reddy S/o. G.Bajarappa, . H.No.4/63, Kota Street, Yemmiganur, Kurnool.
3. G.Vijay Kumar S/o. G.Rangappa, H.No.LIC of India Near RTC Busstand, Adoni, Kurnool.
4. M.P.Jermia, S/o. M.P.Purshotham, H no.21/404/488A, Indra Nagar, Adoni, Kurnool.
5. B.Narasanna, S/o. B.Tikkanna. H.No.1/3301, SMT Colony, Yemmiganur, Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 5

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **19-07-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
Place: Kurnool.
Date: -7-2023.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 224/2022

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer .... Disputant
And
K. NAGARAJU & Others ...Opponents

1. K.Naga raju S/o K.Subbarayudu Hindu aged about 54 years. Privet Employee . H.No:21/44b,Uppari,Street Nandyal Kurnool (Dt)
2. T.Prasada Rao S/o J.Laxmana Rao Muslim aged about 54. years. Typist In Adoni Munispality Office H.No:2-52,Pedda Kottala(v)Nandyal Kurnool (Dt)
3. T.Kashaiah S/o Naga Sheshulu Hindu aged about 42 Years. Attendet In Commerciel Tax Dept Nandyal . H.No.4/515/K/6,Eklavya Colony Markapur Kurnool (Dt).
4. P.Minnulla S/o P.Husen Sab Muslim aged about 52 Years. Record Asst In Govt College B.comp, EMP Id : 0905111 H.No.301,Srisai Apartment Doctor Colony Kurnool (Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **19-07-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
Place: Kurnool.
Date: -7-2023.
// By the Order of the Deputy Registrar ofChits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 200/2020

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer .... Disputant
And
G. VENKATESHWARI & Others ...Opponents

1. G.VENKATESWARI, W/o. G.Hanumanna. Hindu aged about 39 years. House Wife. H.No:MIG,1/318 Near National School, Adoni(M), Kurnool (Dt).
2. G.Hanumanna, S/o. G.Pedda Madanna, Hindu, aged about 45 years. RL-Retail Liabilities in Kotak Mahindra Bank at Holagunda. H.No:MIG 1/318, Near National School, Adoni(M), Kurnool (Dt).
3. E.Veda Maria Raju, S/o. Emmay David Yesu Das. Hindu aged about 49 years. Conductor GR-II in APSRTC at Pathikonda. H.No.17-189-1-6, SR Nagar, Pathikonda(M), Kurnool(Dt).
4. B.Gurunath S/o. B.Vasanthappa, Hindu aged about 44 years. Conductor GR-II in APSRTC at Adoni. H.No.21/405/1-1-A, RTC Colony, Adoni(M), Kurnool(Dt).
5. B.Bangaraiah S/o. B.Basanna, Hindu aged about 36 years. Track men in South Central Railway at Guntakal. H.No.2151, Gonekal, Kuppagal(P), Adoni(M), Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 5

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **19-07-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
Place: Kurnool.
Date: -7-2023.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 284/2018

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer .... Disputant
And
B. THULASAMMA & Others ...Opponents

1. B.Tulasamma, W/o. Yerri Swamy. H.No.1/2101/3, Wevars Colony, Yemmiganur, Kurnool(Dt).
2. M.Yerri Swamy, S/o. Mallaiah. H.No:1/2101/3, Wevars Colony, Yemmiganur, Kurnool(Dt).
3. S.Samuel Jayakar, S/o. S.Balaraju. H.No.1/3026, SMT Colony, Yemmiganur(M), Kurnool(Dt).
4. B.Pullanna, S/o. Danam. H.No.1-170, Church Street, Perusomala, Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 4

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **19-07-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
Place: Kurnool.
Date: -7-2023.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 155/2020

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer .... Disputant
And
G. VENKATESHWARI & Others ...Opponents

1. G.Venkateswari, W/o. G.Hanumanna. Hindu aged about 39 years. House Wife H.No: 1/318,Near National School,Adoni.(Dt).
2. G.Hanumanna, S/o.G.Madanna. Hindu aged about 45 years. Sub-StaffIn Kotak Mahendra Bank Holagundla,Kurnool . H.No. M.I.G 1/318. Near Nntinal School Adoni Nndal,Adoni,Kurnoo,(Dt).
3. E.V.M.Raju, S/o.E.Devid Yesudas. Hindu aged about 49 years. Condector Gr-2 In A.P.S.R.T.C At,Pattikonda .H.No. 17-189-1-6,SR.Nagar Pattikonda, Kurnool,(Dt) .
4. N.Bheemeshwar Rao, S/o. Mallaiah Hindu aged about 43 years. B.In Kapil Chit Funds At Adoni Branch . H.No. 1-677/3,Ravendra Nagar,TVS Show Room Adoni Kurnnol, (Dt).
5. K.Muni Swamy , S/o K.Eswarappa Hindu aged about 30 years. B.M,In Kapil Chit Funds At Adoni Branch . H.No. 1-677/3,Ravendra Nagar,TVS Show Room Adoni Kurnnol, (Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 5

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **19-07-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
Place: Kurnool.
Date: -7-2023.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS (DISTRICT REGISTRAR) KURNOOL.
ARB. CLAIM PETITION No. 157/2020

Between:-
M/s. Kapil Chits Hyderadad Pvt. Ltd., Rept. by its Legal Officer .... Disputant
And
J. SHIVANNA & Others ...Opponents

1. J.Shivanna, S/o. J.Narasanna. Hindu aged about 56 years. Poojari in Urukunda Eranna Swamy Temple at Urukunda(Temperary). H.No:1st Ward, Kowthalam Road, Urukunda(M), Kurnool (Dt).
2. K.Mohan Murali Krishna Sharma, S/o. K.Sreedhar nath, Hindu aged about 35 years. Veda Pandit in Eranna Temple at Urukunda. H.No:1-39, Near Temple Eranna Urukunda, Kurnool(Dt).
3. J.Shiva Kumar, S/o. J.Shivanna Hindu aged about 33 years. Archaka in Urukunda temple at urukunda. H.No.1st Ward, Kowthalam Road, Urukunda(M), Kurnoool (Dt).
4. J.Erappa S/o. J.Chinna Eranna, Hindu aged about 49 years. Prabhana archaka in urukunda temple. H.No:1-6, Kowthalam Road, Urukunda(M), Kurnool(Dt).
5. J.Veeresh S/o. J.Ramachandrudu, Hindu aged about 46 years. Cook Asst in Eranna Swamy Temple(Temporary). H.No:1-412, Urukunda(v), Kowthalam(M), Kurnool(Dt).
6. C.Hanumantha Rao S/o. C.Balasu bramanyam, Hindu aged about 36 years. Veda Pandit at Sri Madava & Anjaneya Swamy Temple in Mamidalapadu. H.No:1-266-A, Mamidalapadu, Kurnool(Dt).

NOTICE TO OPPONENTS No. 1 TO 6

WHEREAS the Disputant Chit Fund Company, in the above Dispute has instituted the above Dispute for recovery of money and the same is posted for your appearance in the said Court on the **19-07-2023** by 11:00 a.m. If you failed to attend the said Court on the said date, the matter will be heard and decided as Exparte.
Place: Kurnool.
Date: -7-2023.
// By the Order of the Deputy Registrar of Chits O/o. District Registrar Stamps & Registrations Dept. Kurnool //.

పట్టణాభివృద్ధికి కృషి

- మున్సిపల్ ఛైర్మన్ శాంత

ప్రజాశక్తి - ఆదోని

మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ శాంత

ఆదోని పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నామని, ప్రజలు సహకరించాలని మున్సిపల్ ఛైర్మన్ శాంత, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ జయమనోజ్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని 36వ వార్డులో కౌన్సిలర్ సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' జరిగింది. మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, మున్సిపల్ ఇంజినీర్ నాగభూషణం రెడ్డి హాజరయ్యారు. ప్రతి గడపకూ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. 2024లో మళ్లీ వైసిపి ప్రభుత్వాన్ని ప్రజల ఆశీర్వదిస్తే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తామని చెప్పారు. వైసిపి పట్టణ అధ్యక్షులు బి.దేవా, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, కౌన్సిలర్ ఫయాజ్, నాయకులు అబ్దుల్ సునర్, ఖాదర్, అమాన్, నల్లారెడ్డి, గోవిందు, అశోక్, నాగరాజ్, ఏసోబు, ఫర్హాద్, భాను, బిటి.లక్ష్మన్న, దుర్గప్ప, బాలాజీ, మధు, భాస్కర్, మునీర్, ఎఇ సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, సన్నీ, రాజేశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి ఉన్నారు.

వైసిపితో విద్యావ్యవస్థ నాశనం

- టిడిపి కౌన్సిల్ లీడర్ దయాసాగర్

గోడపత్రికను విడుదల చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

విద్యా వ్యవస్థను సర్వ నాశనం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసమర్థ, అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర విద్యార్థులందరూ విద్యను కొనసాగించలేక, ఫీజులు కట్టుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మున్సిపల్ టిడిపి కౌన్సిల్ లీడర్ దయాసాగర్, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు మాదిగ నాగరాజు, సి.రంజిత్ కుమార్ తెలిపారు. బుధవారం టిడిపి, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 'కంస మామ ఫీజు ఎక్కడ' అనే గోడపత్రికను సిద్ధార్థ డిగ్రీ కళాశాల విద్యార్థుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులు మధ్యలో విద్యకు దూరమవుతున్నప్పటికీ, ఈ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని తెలిపారు. ఎయిడెడ్ విద్యా సంస్థలు నిర్వీర్యం చేసేలా తెచ్చిన జిఒలను వెనక్కి తీసుకోవాలని, జిఒ 71ను రద్దు చేసి పేద విద్యార్థులకు ఉన్నత విద్యనందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు చెల్లించాలని కోరారు. హాస్టల్‌లో వసతులు లేక, సొంత భవనాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. టిఎన్ఎస్ఎఫ్ నాయకులు అర్జున్ శశి, భీమా గౌడు, ఉరుకుంద, నరేష్, సోషల్ మీడియా హరి పాల్గొన్నారు.

'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

ప్రచార జాతాను నిర్వహిస్తున్న రైతు సంఘం నాయకులు

- రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

గతేడాది ఖరీఫ్‌లో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఈనెల 30న విజయవాడలో జరిగే నిరసనను జయప్రదం చేయాలని ఎపి రైతు సంఘం మండల నాయకులు నరసింహులు కోరారు. బుధవారం గోనెగండ్లలో 'చలో విజయవాడ'ను జయప్రదం చేయాలని కోరుతూ జాతా నిర్వహించి, కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతేడాది నవంబర్, డిసెంబర్ నెలల్లో, ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో కురిసిన అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. వారికి ఎలాంటి నష్టపరిహారమూ, ఇన్‌పుట్ సబ్సిడీ అందలేదన్నారు. ప్రభుత్వం వారికి పంట నష్టపరిహారం అందజేసే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

వాహనదారులకు హెచ్చరికలు జారీ చేస్తున్న ట్రాఫిక్ సిఐ పార్థసారథి

నిబంధనలు పాటించకపోతే కేసులు : ట్రాఫిక్ సిఐ పార్థసారథి

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని ట్రాఫిక్ సిఐ పార్థసారథి హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని మెయిన్ రోడ్డులో రోడ్లపై ఎక్కడపడితే అక్కడ ఆపిన వాహనాల యజమానులకు, ఆయా దుకాణాల యజమానులకు, బ్యాంకుల మేనేజర్లకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఆంధ్ర బ్యాంకు ప్రాంతంలో రోడ్డుపైనే వాహనాలు నిలిపివేయడంపై ట్రాఫిక్ స్తంభిస్తుండడంపై బ్యాంకు మేనేజర్‌తో చర్చించారు. బ్యాంకు ముందు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేయాలని, వాహనాల కోసం పార్కింగ్ స్థలం కేటాయించాలని సూచించారు. అలాగే వాహనాల యజమానులకు కౌన్సెలింగ్ ఇచ్చి జరిమానా వేశారు.

పెద్దకడబూరు ఎంపిడిఒగా శ్రీనివాస రావు

పెద్దకడబూరు : పెద్దకడబూరు ఎంపిడిఒగా శ్రీనివాసరావు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకు అంకితమవుతానని తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజాప్రతినిధుల సహకారంతో మండల అభివృద్ధికి పాటు పడతానని స్పష్టం చేశారు.

మత్తు పదార్థాల నివారణకు ప్రత్యేక చర్యలు

- పోలీసు యంత్రాంగం ప్రత్యేక నిఘా - డీఎస్పీలకు సబ్ కలెక్టర్ సూచనలు

ప్రజాశక్తి - ఆదోని

మత్తు పదార్థాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ డీఎస్పీలకు సూచించారు. బుధవారం సబ్ కలెక్టర్ ఛాంబర్‌లో 'మత్తు పదార్థాల నియంత్రణపై' ఆదోని డీఎస్పీ శివ నారాయణ స్వామి, ఎమ్మిగనూరు డీఎస్పీ సీతారాముడుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా వాటికి అలవాటైన వారిని కుటుంబ డాక్టరు విధానం ద్వారా ఇంటింటికీ వైద్యం అందించే వైద్య సిబ్బంది గుర్తించి వారికి అవసరమైన వైద్య సదుపాయం అందజేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో కూడా సమీక్షలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. ప్రయివేట్ వాహనాల ద్వారా మత్తు పదార్థాల రవాణా జరిగే అవకాశం ఉంటుందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బస్సులలో పార్శిల్ సర్వీసుల ద్వారా రవాణా చేసే వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యా శాఖకు సంబంధించి అన్ని పాఠశాలలు, కళాశాలలు, సచివాలయాల్లో మత్తు పదార్థాల వాడకం వల్ల జరిగే అనర్థాలను సూచిస్తూ బ్యానర్లు ఏర్పాటు చేయాలన్నారు. మత్తు పదార్థాల రవాణాకు సంబంధించి కౌంటర్ ఇంటెలిజెన్స్ ఇచ్చిన సమాచారం మేరకు దాడులు చేసి సీజ్ చేయాలన్నారు. ఎక్కువ శాతం ఇతర ప్రాంతాల నుంచి భవన నిర్మాణ పనులకు వచ్చే వారే మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, వారికి కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. పోలీసులు కూడా గ్రామాల్లో పల్లెనిద్రకు వెళ్లినప్పుడు గ్రామస్తులకు అవగాహన కల్పించాలని చెప్పారు. బస్టాండ్, రైల్వే స్టేషన్ పరిసరాల్లో ఎక్కువ శాతం యువత మత్తు పదార్థాలు వినియోగిస్తున్నారని సమాచారం ఉందన్నారు. వారిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మెడికల్ షాపుల్లో కూడా మత్తుకు సంబంధించిన మందులు ఇచ్చే సమయంలో సంబంధిత సిబ్బంది తప్పనిసరిగా ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మందులు అందజేసేలా ఆదేశాలు ఇవ్వాలన్నారు. వైట్‌నర్స్ వల్ల కూడా ఎక్కువ శాతం యువత మత్తుకు బానిసలవుతున్నారని తెలిపారు. వైట్‌నర్స్ అమ్మే స్టేషనరీ షాపుల్లో ఎంత మేరకు వైట్‌నర్స్ కొన్నారు, ఎంత మేరకు అమ్మకాలు జరిగాయి, తదితర వివరాలను పరిశీలించేందుకు డివిజన్ స్థాయిలో మున్సిపల్ కమిషనర్, మండల స్థాయిలో ఎంపిడిఒలు స్టేషనరీ షాపుల యజమానుల నుంచి వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాలన్నారు.

సబ్ కలెక్టర్‌తో సమావేశమైన డీఎస్పీలు

అధికారుల తప్పిదాలతో

భూమి మాయం...

ప్రజాశక్తి-ఆలూరు

సైనికునిగా పని చేసిన తనకు ప్రభుత్వం ఇచ్చిన 2.96 ఎకరాల భూమిలో అధికారుల తప్పిదాలతో 53 సెంట్ల భూమి మాయం చేసినట్లు మాజీ సైనికుడు బి.మహేష్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 53 సెంట్ల భూమి కోసం 13 ఏళ్లుగా అధికారులకు, ముఖ్యమంత్రి, కలెక్టర్లకు విన్నవించినా న్యాయం జరగలేదని తెలిపారు. తనకు న్యాయం చేయకపోతే ఆలూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని చెప్పారు. పట్టణ శివార్లలో 1979లో ప్రభుత్వం దళితులకు ల్యాండ్ సీలింగ్ ద్వారా 27 ఎకరాలు ఇవ్వగా తనకు ప్రభుత్వం హత్తి బెళగల్ గ్రామానికి చెందిన సర్వే నెంబరు 622లో 2.96 ఎకరాల భూమిని ఇచ్చారన్నారు. అప్పటి నుంచి ఆ భూమిని తానే సాగు చేసుకుంటూ ఆలూరు స్టేట్ బ్యాంకులో 2.96 ఎకరాలకు పంట రుణం కూడా తీసుకున్నట్లు తెలిపారు. 2011లో తనకు కేటాయించిన భూమిలో 53 సెంట్ల భూమిని వేరే వారి భూమిలో రెవెన్యూ అధికారులు కలిపారన్నారు. ప్రస్తుతం తనకు 2.43 ఎకరాల భూమి మాత్రమే ఉన్నట్లు ఆన్‌లైన్‌లో చూపుతోందని తెలిపారు. ఈ అవకతవకలపై 2015లో రెవెన్యూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. సర్వే చేయిస్తే తన భూమిలో ఉండాల్సిన 53 సెంట్లు పక్కనే ఉన్న హత్తి బెళగల్‌కు చెందిన నల్లన్న కుమారుడు గుండప్ప పొలంలో కలిసినట్లు తేలిందని తెలిపారు. గుండప్పకు ప్రభుత్వం ల్యాండ్ సీలింగ్ భూమి ఇస్తే ఆ భూమి ప్రస్తుతం ప్రభాకరయ్య పేరుతో ఉందని చెప్పారు. గుండప్ప పేరు మార్చుకొని ప్రభాకరయ్యగా చలామణి అవుతూ తమ భూమిలోని 53 సెంట్ల భూమిని కబ్జా చేసి తన భూమిలో కలుపుకున్నారని తెలిపారు. ఆర్‌టిఐ యాక్ట్ ప్రజాదర్బార్, స్పందన వంటి కార్యక్రమాల్లో కలెక్టర్, ఆర్‌డిఒలకు అర్జీలు ఇస్తూనే ఉన్నామని, ఏ ఒక్క అధికారి కూడా స్పందించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక అధికారుల వద్దకు తిరిగి విసిగిపోయానని, అధికారుల నిర్లక్ష్యంపై తహశీల్దార్ కార్యాలయం వద్ద న్యాయం జరిగే వరకు ఆమరణ దీక్ష చేపడతామని తెలిపారు. ఆ క్రమంలో తన ప్రాణం పోయినా ఫర్వాలేదన్నారు. ఉన్నతాధికారులు తన సమస్యపై స్పందించాలని కోరారు.

ప్రభుత్వం ఇచ్చిన పట్టదారు పాసు పుస్తకాన్ని చూపుతున్న మాజీ సైనికుడు మహేష్

ఎంపిడిఒ బంగారమ్మకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వెటర్నరీ అసిస్టెంట్ పోస్టుల్లో

క్లస్టర్ విధానాన్ని ఎత్తేయాలి

- డిప్లొమా పూర్తి చేసిన వారికే వెటర్నరీ పోస్టులు కేటాయించాలి

- ఎంపిడిఒకు ఎన్ఎస్‌యుఐ వినతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

వెటర్నరీ అసిస్టెంట్ పోస్టుల్లో క్లస్టర్ విధానాన్ని ఎత్తేయాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు సురేష్ యాదవ్, నాయకులు రంగస్వామి, హరి, వీరేష్, శివరాం, భాస్కర్, సోమిరెడ్డి కోరారు. బుధవారం ఎంపిడిఒ బంగారమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో, సచివాలయ పరిధిలో ఖాళీగా ఉన్న యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేసేందుకు క్లస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. 3 నుంచి 5 రైతు భరోసా కేంద్రాలను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి రైతు భరోసా కేంద్రాల్లో పోస్టులను మిగులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో గత మూడేళ్ల నుంచి డెయిరీ ఒకేషనల్, డిప్లొమా చదివిన అభ్యర్థులు సుమారు 30 వేల మందికిపైగా నష్టపోతున్నారని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలతో క్లస్టర్ విధానం మీద ఇచ్చిన సర్క్యులర్‌ను రద్దు చేసి ఖాళీగా ఉన్న యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

30న ధర్నాను జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు

ప్రజాశక్తి - ఆదోని

పెరిగిన విద్యుత్ చార్జీలకు నిరసనగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 30న విద్యుత్ డివిజనల్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు, సీనియర్ నాయకులు ఈరన్న, సిపిఐ జిల్లా సమితి కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, పట్టణ కార్యదర్శి సుదర్శన్ కోరారు. బుధవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిపిఎం మండల కార్యదర్శి లింగన్న, పట్టణ కార్యదర్శి వర్గసభ్యులు గోపాల్, తిప్పన్న, సిపిఐ మండల కార్యదర్శి రాజు, ఎంకప్ప, నాయకులు నాగరాజు, దస్తగిరి పాల్గొన్నారు. **ఆలూరు** జ్యోతిబసు భవన్‌లో గోడపత్రికలను విడుదల చేశారు. రైతుసంఘం మండల కార్యదర్శి అగ్రహారం ఈరన్న, నాయకులు కెపి.నారాయణస్వామి, వీరేష్, నాగరాజు, పరమేష్ గౌడ్, ఎం.వీరేష్, షేకన్న, నరసింహా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఈరన్న

భూమి పూజ నిర్వహిస్తున్న నాయకులు

పట్టణాభివృద్ధి వైసిపి లక్ష్యం

- వైసిపి సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి

-16, 14, 5, 6వ వార్డులో కల్వర్ట్, సిసి రోడ్డు, పైపులైన్ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణాభివృద్ధే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేయడం ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి లక్ష్యమని తెలిపారు. బుధవారం పట్టణంలో రూ.కోటి వ్యయంతో 16వ వార్డులో కల్వర్ట్, 14వ వార్డులో పైపులైన్, 5వ, 6వ వార్డుల్లో పైపులైన్, 6వ వార్డులో 'గడపగడపకు మన ప్రభుత్వం' కింద మంజూరైన సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఇందులో భాగంగానే 16వ వార్డు కురువ ఫంక్షన్ హాలు ఎదురుగా కొన్నేళ్ల నుంచి ప్రజల ఇబ్బంది దృష్ట్యా, సమస్య పరిష్కారం కోసం కల్వర్టు, సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

వ్యక్తి అరెస్టు

- అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్లలో ఓ వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని, మోటార్ సైకిల్‌ను సీజ్ చేసినట్లు ఎస్ఐ తిమ్మారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. గోనెగండ్ల గ్రామానికి చెందిన బోయ రంగస్వామిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 192 జాన్స్ ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎపి 21 క్యూ 8052 నెంబర్ గల మోటార్ సైకిల్‌ను సీజ్ చేసి అతడిని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఎఎస్ఐ తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న మద్యం చూపుతున్న ఎస్ఐ

ప్రదీప్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఒ

ప్రజాశక్తి - పెద్దకడబూరు

పెద్దకడబూరు కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో ప్రత్యేకాధికారిగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన రుక్సానా పర్వీన్ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో వైసిపి యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రదీప్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేశారు. కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో బాలికల విద్యాభివృద్ధికి కృషి చేయాలని ప్రదీప్ రెడ్డి కోరారు.

ప్రదీప్‌రెడ్డిని కలిసిన ఎస్ఒ

ఇళ్లవద్దకే సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటి వద్దకు పార్టీలకు అతీతంగా అందిస్తున్నామని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ.హాఫీజ్ ఖాన్ అన్నారు. గురువారం నగరంలో 12వ వార్డులో రాధాకృష్ణ థియేటర్, డబరావీధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి..ప్రభుత్వ పథకాలను వివరిస్తూ...ప్రజా సమస్యలు తెలుసుకుంటూ.. ఆప్యాయంగా ప్రజలును పలుకరిస్తూ ముందుకు సాగారు. సంక్షేమ పథకాల రారాజు సీఎం జగన్ అని ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మనకు మన ప్రభుత్వానికి జగనన్నని ఆశీర్వదించాలని కోరారు. వీధిలో ఉన్న డ్రైనేజీ, మురికి కాలువల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే సనుకూలంగా స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపాలిటీ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డునాయకులు నవీన్, హనీఫ్, శ్రీను వైసీపీ వార్డ్ ముఖ్య నాయకులు, కన్వీనర్లు, ఆర్‌పిలు, సచివాలయం సిబ్బంది, అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలందించాలి

- సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా

ప్రజాశక్తి - ఆదోని

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు భరత్ కుమార్, శ్రీనివాసులు, గర్ల్స్ కన్వీనర్ సంయుక్త డిమాండ్ చేశారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ప్రభుత్వ కళాశాల నుంచి విద్యార్థినులు ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. పేద విద్యార్థులు పాఠ్య పుస్తకాలు కొనుక్కోలేని పరిస్థితి ఉందన్నారు. వెంటనే ఇంటర్మీడియట్ విద్యకు ప్రత్యేక నిధులు కేటాయించి ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందజేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్, నాగరాజు, గౌస్, పవన్, రాజు, శాంతి, రాధిక పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న నాయకులు, విద్యార్థులు

గృహాలను పరిశీలిస్తున్న ఎంపిపి హేమలత, సర్పంచి గోవిందరాజులు

గృహాలను నాణ్యతగా నిర్మించాలి

- ఎంపిపి జూటూరు హేమలత మారయ్య

ప్రజాశక్తి - చిప్పగిరి

చిప్పగిరిలోని జగనన్న కాలనీలో థర్డ్ పార్టీ నిర్మిస్తున్న గృహాల్లో నాణ్యత లోపించకుండా చూడాలని ఎంపిపి జూటూరు హేమలత మారయ్య పేర్కొన్నారు. బుధవారం చిప్పగిరి సర్పంచి దాసరి గోవిందరాజులుతో కలిసి జగనన్న కాలనీలో నిర్మాణాలు పరిశీలించి నిర్మాణాల్లో అవకతవకలను చూసి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తక్కువ పునాదుల కొలతలు, 20 ఎంఎం కంకరకు బదులుగా చిప్స్ వాడడం ఏమిటని ఇన్‌ఛార్జీ ఎఇ భవ్యను ప్రశ్నించారు. ఇలా నిర్మాణాలు చేపడితే సంవత్సరం దాటకముందే కూలిపోతాయన్నారు. దగ్గరుండి చూసుకోవాల్సిన అధికారులు పని ప్రదేశంలో లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇలాగే నిర్మాణాలు జరిగితే తమ ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్నారు. నిర్మాణాలు నాణ్యతగా ఉండే విధంగా చేపట్టాలని లబ్ధిదారులు తమ దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. కొన్ని గృహాలకు సిమెంట్, ఇటుకలు కూడా నాసిరకంగా వాడినట్లు పేర్కొన్నారు. కనీసం కొంతవరకైనా నాణ్యత ఉండాలని సూచించారు. అనంతరం సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్, ఇన్‌ఛార్జీ ఎఇ భవ్య మాట్లాడారు. తాను పని ప్రదేశంలో లేనందువల్ల 20 ఎంఎం కంకరకు బదులుగా చిప్స్ వేశారని తెలిపారు. వెంటనే తీసివేసి కంకర వేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. విషయంపై విలేకరులు ప్రశ్నిస్తూ... నాణ్యత ఉండే విధంగా తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారిగా మీపై ఉందని తెలిపారు. పని ప్రదేశంలో లేనప్పుడు ఈ విధంగా జరిగిందని, కచ్చితంగా నాణ్యత ఉండే విధంగా నిర్మాణాలు జరిగేందుకు చర్యలు తీసుకుంటామని ఎఇ తెలిపారు.

ప్రజాశక్తి ఎఫెక్ట్

- స్పందించిన అధికారులు

ప్రజాశక్తి - హోళగుంద

ఎల్లార్తి షేక్షావలీ, షాషావలీ స్వామి దర్గాలో రూ.కోట్లలో దోపిడీ, కనీస సౌకర్యాల్లేక అల్లాడుతున్న భక్తులు అని ప్రజాశక్తిలో మంగళవారం ప్రచురితమైన వార్తకు వక్ఫ్‌బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.అబ్దుల్ రహమాన్ బుధవారం స్పందించారు. దర్గాలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, ఎవరైనా చందాలు అడిగితే వక్ఫ్‌బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు చరవాణి ద్వారా సమాచారం అందించాలని బహిరంగ బోర్డు ఏర్పాటు చేశారు. దర్గాలో భక్తులు సమర్పిస్తున్న కానుకలు హుండీకి సీల్ వేశారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - ఆస్పరి : గతేడాది ఖరీఫ్‌లో పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం, పంట బీమా విడుదల చేసి ఆదుకోవాలని రైతుసంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మధు రెడ్డి, రంగస్వాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం చలో విజయవాడ గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వేదవతి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి నీటి సామర్థ్యాన్ని 8 టిఎంసిలకు పెంచాలని పేర్కొన్నారు. నీటి సామర్థ్యం పెంచితే ఆలూరు నియోజకవర్గంలోని గ్రామాలకు సాగు, తాగునీరు అందించవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వెళ్లాలంటే ఇబ్బదులు పడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అనంతరం ఈనెల 30న రైతుసంఘం అధ్వర్యంలో నిర్వహించే చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోడ పత్రికులు విడుదల చేశారు. మండల నాయకులు బాలకృష్ణ, మనోహర్, కౌలుట్లయ్య, రామాంజనేయులు, వీరాంజి, అంజి పాల్గొన్నారు.

గోడ పత్రికలు విడుదల చేస్తున్న రైతు సంఘం నాయకులు

తప్పిపోయిన మూగజీవాలు

ప్రజాశక్తి-సి బెళగల్ : సి బెళగల్ మండలం పోలకల్‌లో 4 మూగజీవాలు కనబడుట లేదని పోలకల్ జేరందేవయ్యావి రెండు ఎద్దులు, ఒక బర్రె, ఒక ఆవు వాము దొడ్లో కట్టేసి ఉండగా ఈ నెల 21న దొంగలు ఎత్తుకెళ్లినట్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐపీరయ్య కేసును దర్యాప్తు చేస్తున్నారు.

కార్మిక సంఘాలకు టిడిపి అండ : టిజి భరత్

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్ : కార్మిక సంఘాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జీ టిజి భరత్ అన్నారు. కర్నూలు మౌర్య ఇన్ లోని పరిణయ ఫంక్షన్ హాల్ లో టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సంఘాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తమకు తెలియజేస్తే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అయితే ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అందరూ కలిసికట్టుగా ఉండి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇక కార్మిక సంఘాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తమ దృష్టికి తీసుకొని వస్తే పార్టీ అధినేత చంద్రబాబుతో చర్చిస్తానన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ అఖిలపక్ష సమావేశంలో ఆర్టీసీ, ఆటో, ఉద్యోగస్తులు, ప్రెస్, సిఐటియు మున్సిపల్, ప్లంబర్స్, మత్స్యకారులు, తదితర కార్మిక సంఘాలు టిఎన్‌టియుసి కర్నూలు, నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు నరసింహులు, అజీజ్, నేతలు అశోక్, ప్రభాకర్, రామకృష్ణ, శ్రీనివాసులు, మోహన్ రావ్ పాల్గొన్నారు.

కార్మిక సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న టిజి.భరత్



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాండ్ర శివానందరెడ్డి

ఉన్నత ఆశయంతో జగనన్న అమ్మ ఒడి

- విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.217.20 కోట్లు జమ
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పేద కుటుంబంలోని పిల్లలు ఉన్నత చదువులు చదవాలన్న సమున్నత ఆశయంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశపెట్టారని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ తెలిపారు. బుధవారం రాష్ట్రంలోని పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో జగనన్న అమ్మ ఒడి నగదు జమ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కంప్యూటర్ బటన్ నొక్కి ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని వైయస్సార్ సెంటినరీ హాల్‌లో వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మార్క్ఫెడ్ చైర్మన్ పిపి.నాగిరెడ్డి, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారు హబీబుల్లా, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సునీతా అమృత్ రాజ్, డిఇఒ సుధాకర్ రెడ్డి తదితరులు కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో జగనన్న అమ్మ ఒడి పథకం కింద అర్హత కలిగిన తల్లులకు ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున 1,67,084 మంది విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాలో రూ.217.20 కోట్లు నేరుగా జమ చేశామని తెలిపారు. పిల్లల చదువుకు పేదరికం అడ్డు కాకూడదన్న ప్రధాన ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న అమ్మ ఒడి పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. అలాగే నాడు-నేడు కార్యక్రమం కింద ప్రతి పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 27,773 మంది విద్యార్థుల తల్లులకు రూ.36.10 కోట్లు, బనగానపల్లిలో 27,128 మందికి రూ.35.26 కోట్లు, డోన్‌లో 28,575 మందికి రూ.37.14 కోట్లు, నందికొట్కూర్‌లో 25,560 మందికి రూ.33.22 కోట్లు, నంద్యాలలో 26,580 మందికి రూ.34.55 కోట్లు, పాణ్యంలో 8536 మందికి రూ.11.09 కోట్లు, శ్రీశైలంలో 22,932 మందికి రూ.29.81 కోట్లు తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని తెలిపారు.

అనంతరం జిల్లా కలెక్టర్, మార్క్‌ఫెడ్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ తదితరుల చేతుల మీదుగా విద్యార్థులు, విద్యార్థుల తల్లులకు అమ్మఒడి మెగా చెక్కును అందజేశారు.

అమ్మ ఒడి చెక్కును విద్యార్థుల తల్లులకు అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్సీ తదితరులు

టిడిపి నందికొట్కూరు అభ్యర్థిగా జయసూర్య

- అధిష్టానం ఆదేశాల మేరకు ప్రకటించిన నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర

ప్రజాశక్తి - నందికొట్కూరు

తెలుగుదేశం పార్టీ నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్యగా పార్టీ అధిష్టానం ప్రకటించినట్లు ఆ పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని అల్లూరు గ్రామంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకట రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డిల ఆధ్వర్యంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరు వెంకట రెడ్డి, మాండ్ర శివానందరెడ్డిలు మాట్లాడారు. రానున్న 2024 ఎన్నికల్లో టిడిపి గెలుపునకు కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో టిడిపి హయాంలో మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి తప్ప నేడు ఏమీ జరగలేదన్నారు. వైసిపి నేతలు అవినీతి అక్రమాలకు తప్ప అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమ య్యారని విమర్శించారు. 2024 ఎన్నికల్లో నందికొట్కూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా గిత్త జయసూర్యను అభ్యర్థిగా ప్రకటిస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యక్రమాలను విస్తతంగా చేపట్టాలని, అధికార పార్టీ చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం గిత్త జయసూర్య మాట్లాడుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, జిల్లా అధ్యక్షులు గౌరు వెంకట రెడ్డి ఆశీస్సులతో తనను అభ్యర్థిగా ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని, ఇచ్చిన అవకాశాన్ని వమ్ము చేయకుండా పార్టీ గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాండ్ర ఉమాదేవి, గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, పలుచాని మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థి జయ సూర్య

మంత్రి బుగ్గన పర్యటనలో అపశృతి

- తేనెటీగలు దాడి - 70 మందికి గాయాలు
- ముగ్గురి పరిస్థితి విషమం - కర్నూలు ప్రభుత్వాస్పత్రికి తరలింపు

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల మండలం కనుమకింది కొట్టాల గ్రామం సమీపంలో బుధవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పర్యటనలో అపశృతి చోటు చేసుకుంది. కనుమకింది కొట్టాల గ్రామ సమీపంలో సహజ సిద్ధంగా ఏర్పడిన బిల్వ స్వర్గం గుహలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంత్రి పరిశీలన చేయడానికి వెళ్లారు. గుహల్లో ఉన్న తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేశాయి. వెంటనే మంత్రికి రక్షణగా సెక్యూరిటీ సిబ్బంది టవళ్లతో కప్పి నిలవడంతో సురక్షితంగా బయటపడ్డారు. మంత్రితో పాటు వచ్చిన నాయకులు, కార్యకర్తలపై దాడి చేయడంతో దాదాపు 70 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో బేతంచెర్ల ప్రజాశక్తి విలేఖరి వేణుగోపాల్ ఉన్నారు. గాయపడిన వారిని వైద్యం కోసం బేతంచెర్ల శేషారెడ్డి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అనంతరం మంత్రి ప్రభుత్వాస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి, ఆరోగ్యపరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసున్నారు. గోరుమానుకొండ సర్పంచి కోడె వెంకటేశ్వర్లు, వాల్మీకి సంఘం నాయకులు రాముడు, మరో ముగ్గురు పరిస్థితి విషమించడంతో కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

తేనెటీగల దాడిలో గాయపడిన ప్రజాశక్తి విలేకరి వేణుగోపాల్

ఆటో నగర్‌ను ప్రారంభించిన మంత్రి బుగ్గన

అంతకుముందు బేతంచర్ల పట్టణ శివారులోని అయ్యల చెరువులో ఆటో నగర్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ లారీ, బస్సు మెకానిక్‌లు అద్దె భవనాలలో ఉంటూ, ట్రాఫిక్‌తో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని, వారి సమస్యలను పరిష్కరించాలన్న సదుద్దేశంతో 26 హెక్టార్లలో ఆటో నగర్‌ను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. మొదటి విడతగా 6.90 ఎకరాలలో ప్రారంభిస్తున్నామని, ప్రతి మెకానిక్‌కు 5 సెంట్ల స్థలంలో షెడ్డు ఏర్పాటు చేసుకొని, జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ వెంకట రెడ్డి, నగర్ పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, తహశీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి, బేతంచర్ల నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు, వైసిపి సీనియర్ నాయకులు బాబుల్ రెడ్డి, వైస్ ఖాజా, ముర్తుజావలి, నాగరాజు, దస్తగిరి, మద్దిలేటి స్వామి దేవస్థానం చైర్మన్ రామ చంద్రుడు, పిఏలు ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి, సిఐ ప్రియతమ్ రెడ్డి, ఎస్ఐ శివ శంకర్ నాయక్, అధికారులు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటోనగర్ ప్రారంభ సభలో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

విత్తనాలు ఆర్‌బికెల ద్వారా ఇవ్వాలి

- కలెక్టర్‌కు రైతు సంఘం నాయకుల వినతి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు అవసరమైన మొక్కజొన్న, పత్తి, వరి విత్తనాలను రైతు భరోసా కేంద్రాల సరఫరా చేయాలని ఎపి రైతు సంఘం నాయకులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. బుధవారం ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ. రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శులు టి. రామచంద్రుడు, సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బారాయుడు తదితరుల ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. జిల్లా వ్యవసాయ అధికారులు రైతాంగానికి అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయంటూ ప్రచారం చేస్తున్నారని, అయితే కేవలం జీలుగ విత్తనాలను మాత్రమే ఇస్తున్నారని, మహానంది వ్యవసాయ ఫారం ద్వారా వరి విత్తనాలు కొంత మందికి మాత్రమే సరఫరా చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జిల్లాలోని మెట్ట ప్రాంత రైతులందరూ మొక్కజొన్న, పత్తి విత్తనాల కోసం, నంద్యాల, కర్నూల్ సోనా వరి విత్తనాల కోసం వివిధ రకాల ప్రైవేట్ సీడ్ కంపెనీల షాపుల చుట్టూ తిరుగుతూ కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. రైతులకు నకిలీ, నాణ్యమైన ఏవో అర్థంకాని అయోమయంలో రైతాంగం ఉన్నారన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే జోక్యం జిల్లా వ్యవసాయ అధికారులు, రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన, అవసరమైన మొక్కజొన్న, పత్తి, వరితో పాటు అన్ని రకాల విత్తనాలను ప్రభుత్వమే సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. పంట రుణాల కోసం బ్యాంకుల్లో సక్రమంగా రుణాలు చెల్లించిన వారికి కూడా సున్నా వడ్డీ డబ్బులు జమ కావడం లేదని తెలిపారు. పావలా వడ్డీ రుణ పరిమితి పెంచి ఇవ్వాలని కోరారు. అకాల వర్షాలు, అధిక వర్షాలతో ఉద్యానవన, వాణిజ్య పంటలు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించాలన్నారు. రెండు సంవత్సరాల నుండి నకిలీ పత్తి విత్తనాల వల్ల నష్టపోయి కోర్టుల్లో కేసులు నడుస్తున్న రైతాంగానికి నష్టపరిహారం చెల్లించకుండా ప్రభుత్వం ఆలస్యం చేస్తుందన్నారు. తెలుగు గంగ, ఎస్ఆర్‌బిసి ప్రాజెక్టుల కింద అసంపూర్తిగా ఉన్న పంట కాలువలను పూర్తి చేయాలని, సోలార్ పరిశ్రమ వల్ల భూములు కోల్పోయిన పిన్నాపురం గ్రామ రైతు కూలీలకు నష్టపరిహారం చెల్లించడంలో 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలగనూరు రిజర్వాయర్, గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మతు పనులను యుద్ధ ప్రాతికరణ చేపట్టాలని, కొత్తపల్లి, పాములపాడు మండలాల్లో లిఫ్ట్ ఇరిగేషన్ సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 167కె జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయే రైతాంగానికి 2013 భూ సేకరణ చట్టం వర్తింపచేయాలని, భూ యజమాని అగ్రిమెంటుతో సంబంధం లేకుండా కౌలు రైతులకు గ్రామసభ ఆధారంగా గుర్తింపు కార్డులను ఇచ్చి అన్ని ప్రభుత్వ పథకాలు వారికి వర్తింపచేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి నగదు బహుమతి, జ్ఞాపికను అందజేస్తున్న బీసీ రాజారెడ్డి

ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు

- మాజీ సర్పంచి బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని రాజారెడ్డి నివాసంలో కోయిలకుంట్ల జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి ఎం.అర్షియాకు ఆయన రూ. 5 వేలు నగదు, మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6న సొంత నిధులతో పదో తరగతి ఫలితాల్లో పాఠశాల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ. 5 వేలు, మండల స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ . 15 వేలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతి, మెమెంటోలు అందజేసినట్లు తెలిపారు. అయితే కొన్ని అనివార్య కారణాలవల్ల ఎం.అర్షియా రాలేదన్నారు. ఆ విద్యార్థిని తనను సంప్రదించడంతో వెంటనే నగదుతో పాటు మెమెంటో అందజేసి సత్కరించామన్నారు. కార్యక్రమంలో వెల్కమ్ ఫోటో స్టూడియో అల్తాఫ్, ఫోటోగ్రాఫర్ నసీమ్, కోవెలకుంట్ల సాధిక్, విద్యార్థిని తండ్రి పాల్గొన్నారు.

రీ సర్వే పనులను జెసి పరిశీలన

ప్రజాశక్తి - మహానంది

మహానంది మండలం తిమ్మాపురం గ్రామ రైతుల పొలాల్లో జరుగుతున్న రీ సర్వే పనులను జాయింట్ కలెక్టర్ నిశాంతి.టి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రీ సర్వే పనుల వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ జనార్ధన్ శెట్టి, డిప్యూటీ తాసిల్దార్, పిఓఎల్ఆర్ డిటి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెసి

అభివృద్ధి పనులు ప్రారంభం

- పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, జిల్లా పరిషత్ చైర్మన్‌లు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమిగుండ్ల మండల కేంద్రంలో రూ. 3 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బొతుల పాపిరెడ్డిలు బుధవారం ప్రారంభించారు. రెండు గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనం, ఉద్యాన పంటల సేకరణ కేంద్రం భవనం, సిసి రోడ్లు, డ్రైన్‌లను ప్రారంభించారు. అంతకుముందు చెర్లోపల్లె నుంచి కొలిమిగుండ్ల ఎంపిడిఒ కార్యాలయం వరకు వైసిపి నియోజకవర్గ యువ నాయకుడు కాటసాని ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ పవన కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని కలలు కంటున్నాడని, అవి కలలుగానే మిగిలిపోతాయన్నారు. లోకేష్‌ను ముఖ్యమంత్రి చేయాలని చంద్రబాబు నాయుడు తహతహ లాడుతున్నారని, వార్డ్ మెంబర్‌గా కూడా లోకేష్ కాలేడని అన్నారు. 2024లో లోకేష్, చంద్రబాబులను మళ్లీ పీకేయడానికి ఎపి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నిత్యం ప్రజల కోసం కష్టపడే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సిఎంగా చేసుకుంటేనే మళ్లీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎవ్వరి ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ నాయకుడు కాటసాని ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి, కొలిమిగుండ్ల మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, మండలం పరిషత్ అధ్యక్షురాలు కారాపాకుల నాగవేణి, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, దస్తగిరి, కొలిమిగుండ్ల సర్పంచి శివరాం, ఎంపీటీసీ వెంకటరమణ, మొలక రాజారెడ్డి, పేరం ఆదినారాయణ రెడ్డి, సత్తి గారి రామిరెడ్డి, నందకిషోర్ రెడ్డి, లాయర్ మహేశ్వర్ రెడ్డి, పులి ప్రకాష్ రెడ్డి, బీగాల వెంకటసుబ్బయ్య, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అక్రమ నిర్మాణాలు చేపట్టరాదు : తహశీల్దార్

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

సున్నిపెంట గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టరాదని, కలెక్టర్ ఆదేశాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని తహశీల్దారు రాజేంద్ర సింగ్ హెచ్చరించారు. బుధవారం స్థానిక సచివాలయం-2లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సున్నిపెంట గ్రామాన్ని ఇరిగేషన్ శాఖ నుండి 11.5.2023న పంచాయతీరాజ్ శాఖకు బదలాయించారని, అప్పటి నుండి కాలనీలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు, అపార్ట్మెంట్లు చేపట్టరాదన్నారు. జీవో 40 ప్రకారం గ్రామం మొత్తం కలెక్టర్ స్వాధీనంలో ఉందన్నారు. కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామాన్ని సర్వే చేసిన తర్వాత తదుపరి కమిటీ నిర్ణయం ప్రకారం తీసుకుంటామన్నారు. పంచాయతీ కార్యదర్శి బాలు నాయక్ మాట్లాడుతూ పంచాయితీకి ప్రస్తుత నిధులు ఏమీ లేవని, గతంలో ఉన్న రూ.1.80 కోట్ల నిధులు పారిశుధ్య కార్మికులకు, సిసి రోడ్లకు, చిన్న చిన్న మరమ్మతులకు వినియోగించినట్లు తెలిపారు. పంచాయతీకి నిధులు రావాలన్నా పూర్తిస్థాయిలో ఎన్నికలు జరిగిన తర్వాతే నిధులు కేటాయిస్తామని సంబంధిత కమిషనర్ వివరించారని చెప్పారు. సర్వే అనంతరం గ్రామాన్ని రెగ్యులైజేషన్ చేయాలా, లీజుకు ఇవ్వాలా అనేది యాక్షన్ ప్లాన్ ప్రకారం ఒక కమిటీని నియమించి ఒక నిర్ణయానికి వస్తారన్నారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే ఇలాంటి నిర్ణయాలు తీసుకోక తప్పదన్నారు. ఏదేమైనా ఎటువంటి అనుమతులు లేకుండా కట్టడాలు చేపట్టరాదని తెలిపారు. సమావేశంలో జలవనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, డిఈ బాబురావు, స్థానిక ఎస్సై గంగయ్య యాదవ్, సచివాలయ సిబ్బంది, ఇరిగేషన్ ఏఈలు, పోలీసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

శ్యామల క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

డాక్టర్స్ డేను పురస్కరించుకుని పట్టణంలోని శ్యామల మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ వైద్యులు డా.సంజీవ్ ఆధ్వర్యంలో శ్యామల ప్రీమియర్ లీగ్ ఎపి రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. పోటీల ప్రారంభోత్సవానికి జిల్లా ఏఎస్పీ వెంకటారముడు, ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షుడు రవికృష్ణ, రామకష్ణ విద్య సంస్థల అధినేత రామకృష్ణారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ క్రీడలు సాధన చేయడం వలన పిల్లలలో మానసిక ఉల్లాసాన్ని, ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న డాక్టర్ సంజీవ్‌ను అభినందించారు. డాక్టర్ సంజీవ మాట్లాడుతూ టోర్నమెంట్లో గెలుపొందిన టీమ్‌లకు మొదటి బహుమతి రూ. 1 లక్ష, రెండవ బహుమతి రూ.50 వేలు, మూడవ బహుమతి రూ. 25 వేలు అందజేస్తామన్నారు. ప్రతి మ్యాచ్ నౌక్ అవుట్ పద్ధతిలో 8 ఓవర్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ టీం నూర్ ఖాన్, నాదీమ్, రహమాన్, అశోక్, శ్రీకాంత్, అక్బర్, దాస్, హుస్సేన్, మాలి తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఏఎస్పి జి.వెంకట రాముడు

చెట్లకు కెమెరా ట్రాప్‌లను అమరుస్తున్న దృశ్యం

గ్రామంలోకి పెద్దపులి రాకుండా జాగ్రత్తలు

- గ్రామస్తులు ఆందోళన చెందవద్దు : ఎఫ్ఆర్ఒ

ప్రజాశక్తి - కొత్తపల్లి

గత రెండు రోజుల నుంచి బలపాల తిప్ప గ్రామంలో ఉన్న ఆవుల మందపై దాడి చేసిన పెద్దపులి గ్రామంలోకి రాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, గ్రామస్తులు ఎవరూ ఆందోళన చెందవద్దని ఆత్మకూరు ఎఫ్ఆర్ఒ పట్టాభి, యాంటీపోచింగ్ స్క్వాడ్ సుభాష్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ మంగళవారం రాత్రి నుంచి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గ్రామస్తుల సహకారంతో పెద్దపులి రాకుండా పెద్ద శబ్దాలు, టపాసులు పేల్చామన్నారు. ముందస్తుగానే రిస్క్యూ వాహనాన్ని కూడా అక్కడే ఏర్పాటు చేశామన్నారు. వారం రోజుల దాకా గ్రామం చుట్టూ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గ్రామంలోకి పెద్దపులి రాకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. పగటిపూట పెద్ద పులి పాద ముద్రలు గుర్తించి అవసరం ఉన్న చోట కెమెరా ట్రాప్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక ఎఫ్ఎస్ఒ నాగేశ్వరరావు, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి ఆఫీస్ సూపరింటెండెంట్‌ను కలిసిన రెడ్‌క్రాస్ బృందం

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కర్నూలు నుంచి నంద్యాల జిల్లా ప్రభుత్వాస్పత్రి ఆఫీస్ సూపరింటెండెంట్‌గా బదిలీపై వచ్చిన అరుణను రెడ్‌క్రాస్ బృందం బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి పూల బొకేను అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లాకు బదిలీపై రావడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ మారుతి కుమార్, కోశాధికారి నాగేశ్వరరావు, డిఎఫ్ఒ రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి ఆఫీస్ సూపరింటెండెంట్ అరుణను మర్యాద పూర్వకంగా కలిసిన రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు

రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ కన్వీనర్‌గా జయ భారత్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నంద్యాల నియోజక వర్గ కన్వీనర్‌గా ఈడమకంటి జయ భారత్ రెడ్డిని నియమించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యర్రపరెడ్డి సురేంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. బుధవారం నియామక పత్రం జయభారత్ రెడ్డికి అందజేశారు. ఈ సందరక్భంగా జయ భారత్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి జాతి కోసం, అన్ని విషయాలలో మరింత బలోపేతం చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు.

చౌడేశ్వరి దేవస్థానంలో వేలం పాటలు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానంలో వేలంపాటలు నిర్వహించగా రూ.34 లక్షల 65 వేల 555 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో రామానుజన్ తెలిపారు. బుధవారం మండలంలోని నందవరం చౌడేశ్వరి దేవస్థానం ఆలయ ఆవరణలో టెంకాయ అంగడి, క్యాంటీన్, కూల్ డ్రింక్ షాప్ సంవత్సర కాలం పాటు పెట్టుకొనుటకు బహిరంగ వేలం దేవదాయ ఇన్స్పెక్టర్ హరిచంద్ర రెడ్డి, ఆలయ ఈవో రామానుజన్ల ఆధ్వర్యంలో వేలం పాటలు నిర్వహించారు. గతేడాది కంటే ఈసారి రూ 1 లక్ష 70 వేలు అధికంగా ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు.

పురాతన నాణేల ప్రదర్శన

ప్రజాశక్తి - బనగానపల్లె : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం నాణేల ప్రదర్శన నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ. స్వర్ణలతా దేవి నాణేల ప్రదర్శనను సందర్శించి గత 200 సంవత్సరాల కాలం నాటి నాణేలను సేకరించి, ప్రదర్శించడం చాలా ఉపయోగమన్నారు. చరిత్ర అధ్యాపకుడు డాక్టర్ కే.బడేసాహెబ్ మాట్లాడారు. అమెరికా, మలేసియా, సౌదీ, చైనా, బెలారస్, రష్యా, నేపాల్, తదితర దేశాల కరెన్సీ నోట్‌లు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ సూర్య నారాయణ రెడ్డి, వ్యాయమ అధ్యాపకులు విజయకుమారి, ఉమా మహేశ్వర రెడ్డి, డాక్టర్ సుధాకర రెడ్డి, నరేంద్రనాథ రెడ్డి, నాగరాజా రెడ్డి, రవికుమార్, వహీదా, వ్యాయమ సహాయకులు సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి - చాగలమర్రి : మండలంలోని చెంచుగూడెం ప్రాథమిక పాఠశాలలో గత 8సంవత్సరాలుగా పని చేసి బదిలీ అయిన ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లును గ్రామస్తులు, విద్యార్థులు బుధవారం ఘనంగా సన్మానించారు. చెంచు విద్యార్థులకు తీర్చిదిద్దడంలో ఎంతో అంకిత భావంతో పని చేశాడని ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు ప్రసాదు ప్రశంసించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాకీర్, ఎస్ఎంసీ చైర్మన్ మురళి పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న విద్యార్థులు, హెచ్ఎం ప్రసాదు

మండలాభివృద్ధికి సమిష్టి కృషి : ఎంపిపి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

బండి ఆత్మకూరు మండలంలోని 20 గ్రామపంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరేడి చిన్న సంజీవరెడ్డి కోరారు. బుధవారం మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపిపి అధ్యక్షతన నిర్వహించారు. ఇటీవల ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు జెసి పాలెం సుంకన్న, ఈర్నపాడు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మృతి చెందడంతో రెండు నిమిషాల్లో మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలని, అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే గుర్తించి వారికి సంక్షేమ ఫలాలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పకడ్బందీగా అమలు చేసి విజయవంతం చేయాలని కోరారు. హౌసింగ్ అధికారి రెడ్డి మాట్లాడుతూ మండలంలో జగనన్న కాలనీల కోసం 1474 పక్క గృహాలను మంజూరు చేయగా 750 పూర్తిస్థాయిలో నిర్మాణాలు చేపట్టారన్నారు. వెలుగు ఏపీఎం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని 1219 గ్రూపులకు రూ. 33 కోట్లు ఎనిమిది బ్యాంకుల ద్వారా అప్పులు ఇచ్చినట్లు తెలిపారు. శ్రీనిధి ద్వారా ఐదు కోట్ల 40 లక్షలు ఇవ్వాల్సి ఉండగా ఏడు కోట్ల 20 లక్షలు ఇచ్చామన్నారు. మండల వ్యవసాయ అధికారి స్వాతి మాట్లాడుతూ జీలుగలు 670 క్వింటాళ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. జిసి పాలెం ఉపాధ్యాయుడు రామారావుపై ఆ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ పాఠశాల నిర్వహణ సరిగా లేదని, నాడు-నేడు పనులు అరకొరగా ప్రారంభించారని, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ముర్తుజాబి సంతకాలను పెట్టించుకుని ఆమెకు వివరాలు తెలియజేయకుండా ఉన్నాడని ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎంపిపి, ఎంపిడిఒ వాసుదేవ గుప్తలు విచారించి త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్పిటిసి బారెడ్డి తులసమ్మ, వైస్ ఎంపిపిలు రాగాల వెంకటరమణ, ముంతల మధు రాణి, అధికారులు ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ లక్ష్మీనరసింహ హౌసింగ్ ఏఈ సుంకిరెడ్డి డాక్టర్ భావన, సర్పంచులు దొర్నిపాటి లక్ష్మమ్మ, కాలూరి శ్వేత కుమారి, ఎంపిటిసిలు అర్జున్, పుల్లయ్య, రామలక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి డి.చిన్న సంజీవరెడ్డి

మహానందిలో శుద్ధజల కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - మహానంది : మహానంది క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం రూ. 48 లక్షలతో ఏర్పాటు చేసిన మహానందీశ్వర జల ప్రసాదం (శుద్ధ జలం)ను శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఉచితంగా తాగునీరు కల్పించాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్షేత్ర అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమన్నారు. క్షేత్ర అభివృద్ధికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో 4 కోట్ల 65 లక్షల రూపాయలతో మహానంది క్షేత్రంలో వసతి గృహాలు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. శ్రీశైలం క్షేత్రాన్ని 60 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ కే మహేశ్వర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు వీరభద్రుడు, మల్లికార్జున, బుసగాని వెంకటేశ్వర్లు, మల్లికార్జున, దివిస్ ల్యాబ్ రేటరీ అధికారి శ్రీనివాసులు, నంద్యాల మార్కెట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని పసుపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పవన్ ఫెస్టిసైడ్స్ అధినేత బింగిమళ్ల పవన్ కుమార్ నగదు బహుమతులను బుధవారం అందజేశారు. విద్యార్థులు చెన్నబోయిన సంతోష్‌కు రూ.10 వేలు, కుమ్మరి శ్రావణికి రూ. 3 వేలు, చెర్లోపల్లి ధనుష్‌కు రూ. 2 వేలు పవన్ ఫెస్టిసైడ్స్ అధినేత బింగిమల్ల పవన్ కుమార్ గ్రామ సర్పంచ్ మూల మోహన్ బాబు గౌడ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సన్నల జనార్దన్ రెడ్డితో కలిసి అందజేశారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివితే దేన్నైనా సాధించవచ్చున్నారు. లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని క్రమశిక్షణతో కష్టపడి చదవాలన్నారు. పవన్ పెస్టిసైడ్స్ అధినేత బింగిమళ్ళ పవన్ కుమార్ తమ తండ్రి బింగిమళ్ళ నాగభూషణం శెట్టి జ్ఞాపకార్థం సొంత గ్రామంలో తాను చదువుకున్న పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు బహుమతులు అందజేయడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రవీంద్ర, శ్రీ గుండు మల్లికార్జున స్వామి దేవస్థానం ధర్మకర్త రాజేశ్వరప్ప, ఆర్యవైశ్య సంఘం నాయకులు బింగిమళ్ళ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు గురు స్వామి, రంగనాథ్, ఖాజావలి, మద్దిలేటి, తిరుపాలమ్మ, యమునా బాయి, సులోచన, వ్యాయామ ఉపాధ్యాయుడు డోర్కాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న బింగిమళ్ల పవన్ కుమార్

టైరు పేలి కారు బోల్తా - వ్యక్తికి స్వల్ప గాయాలు

ప్రజాశక్తి - చాగలమర్రి : మండలంలోని పెద్దబోధనం గ్రామ సమీపంలోని 40వ జాతీయ రహదారిపై కారు టైరు పేలి బోల్తా పడిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. హైదరాబాదు నుంచి కారులో మస్తాన్ కుటుంబీకులతో స్వగ్రామమైన రాజంపేటకు బక్రీద్ పండగకు బయల్దేరారు. మండలంలోని పెద్దబోధనం గ్రామ సమీపంలోని కాశినాయన ఆశ్రమం సమీపానికి చేరుకోగానే కారు ముందుభాగం టైరు పేలి బోల్తా పడింది. కారు నుజ్జునుజ్జైంది. కారులోని మస్తాన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. మిగిలిన వారు సురక్షితంగా బయటపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

మున్సిపల్ స్థలాలను కాపాడాలి : సిఐటియు

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాండురంగ స్వామి దేవాలయం ఎదురుగా ఉన్న మున్సిపల్ స్థలాన్ని కాపాడాలని, అదే స్థలంలో గతంలో మెకానిక్ షెడ్లు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న కార్మికులకు షెడ్లు వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని సిఐటియు, వ్యకాసం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. ఈ ధర్నాకు సిఐటియు పట్టణ కార్యదర్శి టి గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు కే భాస్కర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పకీర్ సాహెబ్ మాట్లాడారు. నందికొట్కూరు పట్టణంలో ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కై ఆక్రమణదారులకు కొమ్ము కాయడం శోచనీయమన్నారు. ఇటీవల సిసి రోడ్డు నిర్మాణం పేరుతో కార్మికుల షెడ్లను తొలగించడం అన్యాయమన్నారు. దేవాలయం ఆదాయం కోసం ఎదురుగా ఉన్న స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టడం తగదన్నారు. మున్సిపల్ అధికారులే ఆ స్థలంలో షెడ్ల నిర్మాణం చేపట్టి కార్మికులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కిషోర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వేణుగోపాల్, మెకానిక్ కార్మికులు సర్వేశ్వరుడు, తమన్, షేక్షావలి, మన్సూర్, షబ్బీర్, గోపాల్, రాజు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

రైతు బజార్‌ను ఉపయోగంలోకి తేవాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని మార్కెట్ యార్డులో రూ.65 లక్షలతో నిర్మించిన రైతు బజారును ప్రజల సౌకర్యార్థం ఉపయోగంలోకి తీసుకురావాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.యేసురత్నం డిమాండ్ చేశారు. నిరుపయోగంగా ఉండి, తాగుబోతులకు నిలయంగా మారిన రైతు బజార్‌ను సిపిఎం పట్టణ కార్యదర్శి ఎ.రణధీర్, నాయకులు ఎ.సురేంద్రలతో కలిసి ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాది రూపాయలు వెచ్చించినప్పటికీ రైతులకు, ప్రజలకు రైతు బజార్ ఉపయోగపడక పోవడం విచారించదగ్గ విషయమన్నారు. ఇప్పటికైనా

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ఆలయ నిర్మాణానికి రూ. 25 లక్షలు విరాళం

ప్రజాశక్తి-డోన్

డోన్ పట్టణ సమీపంలోని హైవే పక్కన నిర్మాణంలో ఉన్న షిరిడి సాయిబాబా ఆలయానికి టిడిపి డోన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి రూ. 25 లక్షలు భారీ విరాళాన్ని ప్రకటించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో 2017లో హైవే పక్కన షిరిడి సాయిబాబా గుడి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ప్రస్తుతం గుడి నిర్మాణం తుది దశలో ఉంది. ఆలయ నిర్మాణానికి సహకారాలు అందించాలని సాయి కమిటీ సభ్యులు సుబ్బారెడ్డిని కోరారు. దీంతో బుధవారం పట్టణంలోని తన నివాసంలో సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు, ఆయన సోదరులు రూ.25 లక్షల విరాళాన్ని సాయి బాబా కమిటీ సెక్రటరీ బివి.రమణ గౌడ్‌కి అందజేశారు. అనంతరం ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, మల్లేశ్వరి, ఆయన తనయుడు ధర్మవరం గౌతమ్ రెడ్డి దంపతులను సాయి బాబా కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా కమిటీ సభ్యులు ఆలా రమణ, కొండా సురేష్, కందుకూరి పార్థసారథి, విజయ్ భట్, శ్రీరాములు, ఆలా మల్లిఖార్జునరెడ్డి, నందిగాం రామ చంద్రరావు, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుబ్బారెడ్డి దంపతులను సన్మానిస్తున్న సాయిబాబా కమిటీ సభ్యులు

ఆర్టీసీ ఆర్ఎం శాంతిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ఇన్నర్‌వీల్ క్లబ్ సేవలు ప్రశంసనీయం

- మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి-డోన్ : ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో డోన్ పట్టణంలో ప్రజలకు సేవలందించడం ప్రశంసనీయమని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. బుధవారం డోన్ పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఆర్టీసీ ఆర్ఎ శాంతి క్లబ్ అధ్యక్షురాలుగా ఉండి చాలా సేవలు అందించడం అభినందనీయమన్నారు. దాతల ద్వారా ప్రజలకు ఉపయోగపడే సేవలు అందించడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఆర్టీసీ ఆర్ఎ శాంతికి మెమొంటోను అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు, రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - నంద్యాల : ప్రభుత్వ పాఠశాల పరిరక్షణ చేయాలని, కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడీని అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎస్‌పిజి గ్రౌండ్ నుండి డిఇఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, జిల్లా అధ్యక్షుడు రాంబాబు మాట్లాడారు. రాష్ట్రంలో 50,677 టీచర్ పోస్టులు ఖాళీలున్నాయని, గత నాలుగేళ్ళల్లో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని అన్నారు. నాడు-నేడు పేరుతో పాఠశాలల్లో జరుగుతున్న పనులలో అవినీతి, అక్రమాలు జరిగాయని, విచారణ జరపాలని డిమాండ్ చేశారు. జగనన్న అమ్మఒడి పథకానికి షరతులు పెడుతూ వేల మంది విద్యార్థులను దూరం చేస్తున్నారని, ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇవ్వాలన్నారు. అనంతరం డిప్యూటీ డిఇఒకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పవన్, జిల్లా నాయకుడు మరిస్వామి, నాయకులు సతీష్, శివ, రాజు, వినోద్ లు పాల్గొన్నారు.

పివి నరసింహారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - నంద్యాల : నంద్యాల పట్టణంలో దివంగత పివి నరసింహారావు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎపి బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి నగరడోణ సుధీర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఎపి బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో పివి నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శోభా హోటల్ రాఘవేంద్ర, తిరుమల ఫర్నిచర్స్ రేణుక, రామూర్తి, సుబ్బారావు, బాలగంగాధర శాస్త్రి, రవిశంకర, నందాలాల్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నగరడోణ సుధీర్ మాట్లడారు. నంద్యాలోని నూనెపల్లె ఫ్లైఓవర్ బ్రిడ్జి, రైల్వే-బ్రాడ్జేజ్, పట్టణ తాగు నీటి సమస్య పరిష్కారం వంటి పనులు ఆయన వల్లే జరిగాయని అన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, మనోహర్, సాయిక్రిష్ణ, మణికంత, మల్లిక, శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొనారు.

పివి చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

నిజాలు తెలుసుకోకుండా ఆరోపణలు తగదు

ప్రజాశక్తి - పాములపాడు

పాములపాడు మండలం పెంచికల పల్లె గ్రామంలో ఎస్సీ స్మశాన వాటికను ఆక్రమించుకున్నాడని తనపై ఆరోపణలు చేయడం సరైనది కాదని పెంచికలపల్లె గ్రామానికి చెందిన ఆర్.ఎల్లా గౌడ్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొంతకాలంగా మారెన్నతో పాటు కలిసి కొంతమంది స్మశాన వాటికను తాను ఆక్రమించుకున్నానని ఆరోపణలు చేస్తున్నారని, అవి వాస్తవాలు కాదని ఖండించారు. తన పట్టా పొలం సర్వే నంబర్ 651 భూమిని మండల సర్వేయరుతో సర్వే చేయించానని, అందులో నా పొలం ఉన్నట్లు మండల సర్వేయర్ ధ్రువీకరణ ప్రత్రం ఇచ్చినట్లు తెలిపారు. కింది భాగంలో ప్రభుత్వ భూమి 652 సర్వే నంబర్లో 5 ఎకరాలు ఉందన్నారు. ఆ భూమిని ప్రజాప్రయోజానాల కోసం ప్రభుత్వం దేనికైనా వినియోగించుకోవచ్చున్నారు. తాను పెంచికలపల్లె గ్రామంలో ఎ స్మశానవాటికను కుడా అక్రమించుకోలేదని, నిజాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు. రాజకీయంగా దెబ్బతీసేందుకు ధర్నాలు నిర్వహించి సోషల్ మీడియాలో కక్షపూరితంగా వైరల్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎవరి భూమిని ఆక్రమించుకోలేదని మీడియాతో వెల్లడించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.ఎల్లాగౌడ్

ఘనంగా సుదర్శన జయంతి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ అహోబిలంలో బుధవారం సుదర్శన జయంతి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎగువ అహోబిలంలోని గర్భాలయంలో జ్వాలా నరసింహస్వామి వారికి చెంచులక్ష్మి అమ్మవారికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం దేవస్థానం ప్రధానార్చకులు కీడాంబి వేణుగోపాల్ స్వామి అధ్వర్యంలో యాగశాలలో సుదర్శన హోమం, పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. హోమంలో ఉభయ దారులుగా పాల్గొన్న భక్తులకు మనియార్ సౌమ్య నారాయణ స్వామి శ్రీవారి శేష వస్త్రాలను, తీర్థ ప్రసాదాలను అందజేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి : ఐసా

ప్రజాశక్తి - నందికొట్కూరు : నందికొట్కూరు డివిజన్ పరిధిలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన ప్రవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఐసా) డివిజన్ కార్యదర్శి రంగస్వామి డిమాండ్ చేశారు. బుధవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

చుక్కల భూమి రైతుల జీవితాల్లో వెలుగులు

- జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగల భరత్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

చుక్కల భూమి రైతుల జీవితాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెలుగులు నింపారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగల భరత్ కుమార్ రెడ్డి అన్నారు. దశాబ్దాల కల నెరవేరిన వేళ సిఎం చిత్రపటానికి పలు రైతు సంఘాల నాయకులు, రైతులు బుధవారం పాలాభిషేకం చేశారు. అనంతరం అఖిలపక్ష రైతు సంఘాల నేతలు రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంగల భరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వంగల భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం చేయలేని పనిని ఆంధ్రప్రదేశ్‌లో చుక్కల భూముల రైతుల ఇబ్బందులను పరిష్కరించి వారు అనుభవించే హక్కును ఇవ్వడం చారిత్రక నిర్ణయమన్నారు. రైతు సంఘం నాయకులు రాజశేఖర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 ఏళ్లు పూర్తయినా ఇప్పటివరకు చుక్కల భూముల రైతుల సమస్యను ఏ ప్రభుత్వం, ఏ ముఖ్యమంత్రి పట్టించుకోలేదని, అలాంటిది సిఎం వైఎస్ జగన్ తీసుకున్న నిర్ణయంతో చుక్కల భూముల రైతుల బాధలు తీరాయన్నారు. ఇక రైతులకు ఉన్న సమస్యలను ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలని కోరారు. అలాగే రైతులకు బ్యాంకులు రుణాలు విరివిగా ఇచ్చి ఆదుకోవాలన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి, ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, రాయలసీమ సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, రాయలసీమ రైతు సంఘం నాయకుడు సుధాకర్ రెడ్డి, నంది రైతు సమాఖ్య ప్రెసిడెంట్ ఎర్రబోలు ఉమామహేశ్వర రెడ్డి, రైతు సంఘం అడ్వైజర్ బోర్డు మెంబర్ రాజమోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తూము శివారెడ్డి, రైతు సంఘం మాజీ అధ్యక్షుడు కొండ మోహన్ రెడ్డి, రైతు నాయకుడు అప్పిరెడ్డి, ఇతర రైతు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రశీదులు తప్పనిసరి : ఎడిఎ

ప్రజాశక్తి - పాములపాడు : రైతులు విత్తనాలు కొనే సమయంలో నకిలీలపై అప్రమత్తంగా ఉండాలని, షాపులలో కచ్చితంగా రశీదులు పొందాలని ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ కోరారు. బుధవారం మండలంలోని మిట్ట కందాల మద్దూరు వానాల గ్రామాలలో ఏడిఏ రైతులకు అవగాహన కల్పించారు. నకిలీ ఎరువులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి లైసెన్ లేని వ్యక్తులు విత్తనాలమ్మినట్లయితే గ్రామస్థాయిలో వీఆర్వో, మహిళా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎఒ ఫణీశ్వర్ రెడ్డి, వాడాల సర్పంచి ఎం.లత, రైతు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

బండిఆత్మకూరు తహశీల్దార్‌గా రవికుమార్

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు : బండి ఆత్మకూరు తహశీల్దార్‌గా రవికుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన కర్నూల్ కలెక్టరేట్‌లో డిప్యూటీ తహశీల్దారుగా విధులు నిర్వహిస్తూ ప్రమోషన్‌పై బండి ఆత్మకూరు తహశీల్దార్‌గా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. నూతన తహశీల్దార్‌కు ఏఎస్ అరుణాదేవి, స్పెషల్ డిప్యూటీ తహశీల్దార్ సౌజన్య, మండల సర్వేయర్ కలీముల్లా, వీఆర్వోలు ఏసుపాదం, వెంకటేశ్వర్లు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

పెండింగ్ బిల్లులు వచ్చేలా చూడండి

ప్రజాశక్తి - చాగలమర్రి : గ్రామాల్లో హౌసింగ్ పరధిలో గృహ నిర్మాణాలు చేపడుతున్న లబ్దిదారులకు ఎన్ఆర్ఈజిఎస్‌లో పెండింగ్ బిల్లులు త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ డిఈ నాగరాజు తెలియజేశారు. చాగలమర్రి ఎంపిడీఓ కార్యాలయంలో ఎంపిడీఓ మహబూబ్‌దౌలా ఆధ్వర్యంలో ఇంజనీరింగు సహాయకులు, ఉపాధి, హౌసింగ్ సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఈ మాట్లాడుతూ గృహ నిర్మాణాలు చేపట్లటిన బ్దిదారులకు ఇంకా పెండింగ్ లో ఉన్న ఉపాధి నిధులకు సంబంధించిన రూ.23 వేలు వెంటనే వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జగనన్న లే అవుట్లలో గహ నిర్మాణాలు జులై 15 నాటికి పూర్తి అయ్యేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ షఫివుల్లా, ఏపిఓ నిర్మల, హౌసింగ్ సిబ్బంది, సచివాలయాల ఇంజనీరింగు సహాయకులు పాల్గొన్నారు.

30న మహాధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్ : రైతాంగ సమస్యలపై ఈ నెల 30న విజయవాడలో జరిగే మహాధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రైతు సంఘం నాయకులు నాగరత్నం కోరారు. బుధవారం మండలంలోని పార్నపల్లిలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆయన మహాధర్నా గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే మహాధర్నా కార్యక్రమంలో రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు సునీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సుధా విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి : సిపిఐఎంఎల్

ప్రజాశక్తి-డోన్ : విద్యా హక్కుని నీరుగారుస్తున్న డోన్ పట్టణంలోని శ్రీ సుధా విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రంగనాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐఎంఎల్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సుధా విద్య సంస్థలు పర్మిషన్ లేకుండా విద్యాసంస్థ పేరు ముద్రించి పట్టణంలోని ఒక గోడౌన్‌లో పుస్తకాలు నిలువ ఉంచి అధిక రేట్లకి విద్యార్థులకు విక్రయిస్తున్నారని చెప్పారు. ఉన్నత అధికారులకు, మండల రెవిన్యూ మెజిస్ట్రేట్‌కి కంప్లైంట్ ఇచ్చినా పట్టించుకోకుండా, రెవిన్యూ సిబ్బంది గోడౌన్ దగ్గరకి వచ్చి వెనక్కి తిరిగి వెళ్లిపోవడం దారుణమన్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పుస్తకాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిఓడబ్ల్యు నాయకురాలు మల్లికా, అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేటు ఆస్పత్రులు

-విద్యార్థి యువజన జెఎసి

ప్రజాశక్తి - నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేటు ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నారని, ఇష్టానుసారంగా బిల్లులు వసూలు చేస్తున్నారని విద్యార్థి యువజన సంఘం జెఎసి నాయకులు పేర్కొన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో జెఎసి నాయకులు మాటఆలడారు. నందికొట్కూరులో జననీ క్లినిక్, లింగారెడ్డి హాస్పటల్ ,జనతా హాస్పటల్, లైఫ్ కేర్ హాస్పటళ్లు వైద్యంను వ్యాపారంగా మారుస్తున్నారని అన్నారు. కొందరు నిర్వాహకులు, వైద్యులు కాసులకు కక్కుర్తిపడుతూ పక్కదారులు తొక్కుతున్నారని చెప్పారు. ఎలాంటి అర్హతలు లేకపోయినా ఆస్పత్రులు ఏర్పాటు చేయడం పరిపాటిగా మారిందన్నారు. మల్టీ స్పెషాలిటీ, 24 గంటల వైద్య సేవల పేరుతో ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు ఆస్పత్రుల్లో రోగులకు వైద్య సేవలు అంతంత మాత్రమే అందుతున్నాయని చెప్పారు. అత్యవసర సమయాల్లో వచ్చే రోగులను ఇతర ప్రాంతాలకు రెఫర్ చేయడంతోనే వైద్యులు సరి పెడుతున్నారని తెలిపారు. వెంటనే సంబంధిత జిల్లా ఉన్నత వైద్యాధికారులు స్పందించి ప్రయివేటు ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సురేష్ యాదవ్, శ్రీనువాసులు, శేఖర్ నాయడు, దిలీప్ రాజ్, భాను ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ సాగునీటి వ్యవస్థపై స్వతంత్ర సంస్థతో సమీక్ష చేపట్టాలి

- రాయలసీమ సాగునీటి సాధన సమితి

ప్రజాశక్తి - నంద్యాల : రాయలసీమ సాగునీటి వ్యవస్థ వాస్తవ పరిస్థితి, అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రాధాన్యత కార్యాచరణకు స్వతంత్ర సంస్థతో సమీక్ష చేపట్టి శ్వేతపత్రం విడుదల చేయాలని, సాగునీటి మౌళిక వసతుల అభివృద్ధికి కార్యాచరణ చేపట్టాలని సిఎం జగన్ మోహన్ రెడ్డికి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం నంద్యాలలోని రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సాగునీటి వ్యవస్థపై ముఖ్యమంత్రికి రాసిన లేఖను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ సాగునీటి మౌళిక వసతులపై ఉమ్మడి మద్రాసు నుండి ఆంధ్రరాష్ట్రం (1953) ఏర్పడిన నాటి పరిస్థితి, విశాలాంధ్ర ఏర్పడిన (1956) నాటి పరిస్థితి, తెలంగాణ రాష్ట్రం విడిపోయిన (2014) నాటి పరిస్థితితో పాటు నేటి పరిస్థితి (2023) పై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన కోరారు. దీని ద్వారా అయినా రాయలసీమ సాగునీటి వ్యవస్థపై సరైన సమాచారం ముఖ్యమంత్రికి అందుబాటులోనికి వస్తుందని, జగన్ మోహన్ రెడ్డి ఆశయాల ప్రకారం రాయలసీమ సాగునీటి వ్యవస్థ అభివృద్ధికి ప్రాధాన్యతతో నిర్ణయాలు తీసుకుంటారని భావిస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు.